Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 146

పేజీలు - 8 వెల- రూ 5:00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

బుధవారం 29, నవంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## తెలంగాణలో పథకాలతో ప్రజలకు బిఆర్ఎస్ వల



2లో..

## తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్



- సర్వశక్తులు ఒడ్డి జనం గెలిపిస్తరు
- ఆరు గ్యారెంటీలను అమలు చేస్తం
- మీతో నాది కుటుంబ సంబంధం
- మల్కాజిగిరి రోడ్ షోలో రాహుల్ గాంధీ

**హైదరాబాద్,నవంబర్28 :** తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్ రాబోతోందని రాహుల్ గాంధీ అన్నారు. మంగళవారం సాయంత్రం మల్కాజ్ గిరిలో జరిగిన రోడ్ షోలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలతో తమది రక్త సంబంధమని, కుటుంబ బంధమని చెప్పారు. ఇందిరాగాంధీ నుంచి తమ వరకు ఆత్మ సంబంధమని అన్నారు. కుట్రలు, హింస లేని భారత్ కోసం తాను భారత్ జోడో యాత్ర చేసినట్టు చెప్పారు. తనపై మోదీ ప్రభుత్వం 24 కేసులు పెట్టిందని, తనకు ఇచ్చిన క్వార్టర్ ను వాపస్ తీసుకుందని చెప్పారు. తెలంగాణలో ఇంత అవినీతి జరుగుతున్న కేసీఆర్ పై కేంద్ర ప్రభుత్వం మిగతా 3లో..

## ఎన్నికల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు

- ప్రలోభాలపై దృష్టి సారించాలి
- మద్యం, నగదు పంపిణీలపై ప్రత్యేక ఫోకస్
- ఎన్నికల నిర్వహణకు పక్కాగా ఏర్పాట్లు
- రాష్ట్ర ఎన్నికల నిర్వహణపై కేంద్రం సమీక్ష
- పలు సూచనలు చేసిన కేంద్ర ఎన్నికల సంఘం




**న్యూఢిల్లీ/హైదరాబాద్,నవంబర్28(ఆర్ఎన్ఎ):** ఎన్నికల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రలోభాలపై దృష్టి సారించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.మద్యం, నగదు కట్టిడిలో చివరి రెండు రోజులు కీలకమని సీఈసీ తెలిపింది. మావోయిస్టు,సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఈసీఐ సూచించింది. సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ఎన్నికల అధికారి, ఇతర అధికారులతో సమీక్షించింది. ఈ కాన్ఫరెన్స్‌కు లా అండ్ ఆర్డర్ అడిషనల్ డీజీ సంజయ్ కుమార్ జైన్, నోడల్ ఆఫీసర్ చీఫ్ మహేష్ భగవత్, జిల్లా ఎన్నికల అధికారులు, సీపీలు, ఎస్పీలు హాజరయ్యారు. సీఈఓ వికాస్ రాజ్, ఆయన బృందం కూడా పాల్గొంది. మంగళవారం సాయంత్రం ప్రచార పర్వం ముగియనుండడంతో తీసుకోవాల్సిన చర్యలపై ఇసి సూచనలు చేసింది. 35వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు ,3లక్షల మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. 13 జిల్లాల్లో సాయంత్రం 4 గంటలకు ప్రచార గడువు ముగియనుంది. పోలింగ్ టైం ముగియగానే సెగ్మెంట్లు ఖాళీ చేయాలని స్థానికేత రులకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. 119 అసెంబ్లీ కేంద్రాలు - 2290 అభ్యర్థులు, ఒకేదశలో ఎన్నికలు జరగనున్నాయి. మిగతా 3లో..

## కామారెడ్డిని దేశం గమనిస్తోంది

- తెలంగాణ దశదిశను మార్చే తీర్పు ఇవ్వాలి
- భూములను కొల్లగొట్టేందుకే కేసీఆర్ కామారెడ్డిలో పోటీ
- టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి



**కామారెడ్డి,నవంబర్28 :** తెలంగాణ దశ దిశను మార్చే తీర్పును కామారెడ్డి ప్రజలు ఇవ్వాలని.. ఇక్కడి తీర్పును దేశం నిశితంగా గమనిస్తోందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కామారెడ్డి ప్రాంతంలో భూములను కొల్లగొట్టేందుకే కేసీఆర్ ఇక్కడ పోటీ చేస్తున్నారని ఆరోపించారు. సీఎం మాటలు నమ్మి మోసపోవద్దని.. గొప్ప తీర్పును ఇవ్వాలని కోరారు. కామారెడ్డి ప్రజల తీర్పును దేశం నిశితంగా గమనిస్తోందని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. పదేళ్లలో ప్రజలకు కేసీఆర్ చేసింది ఏమీ లేదని విమర్శించారు. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయకుండా వైశ్యులను కేసీఆర్ సర్కార్ మోసం చేసిందని ఆరోపించారు.ఈ క్రమంలోనే వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు మిగతా 3లో..

## తెలంగాణలో మళ్లీ అధికారం మాదే



- ముచ్చటగా మూడోసారి విజయం సాధిస్తున్నాం
- ట్విట్టర్ వేదికగా కెటిఆర్ జోస్యం

2లో..

## అహంకారం ఒకవైపు - అత్యాశ మరో వైపు

- ఆత్మ గౌరవం కోసం ఆడ బిడ్డ పోరాటం ఇంకో వైపు
- ఆడ దాన్ని నేను - ఆత్మ గౌరవం నిలబెట్టేందుకే నా పోరాటం
- గడప - గడపకు మీ ఇంటి ముందుకు వచ్చిన మీ ఆడబిడ్డను నేను
- ఓడి పట్టుకొని ఓట్లను ఓడిబియ్యంగా అడిగిన శ్రావణి
- ఆశీర్వదించండి... నన్ను ఆదరించండి....
- ఈ ఎన్నికల్లో గెలిపించి మీకు సేవ చేసే భాగ్యం నాకు కల్పించండి
- బిజెపి జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి బోగ శ్రావణి



**జగిత్యాల జిల్లా ప్రతినిధి నవంబర్ 28 (ప్రజామంటలు):** జగిత్యాల నియోజక వర్గంలో అహంకారం ఒకవైపు, అత్యాశ మరో వైపు, ఆత్మ గౌరవం కాపాడేందుకు ఒక ఆడ దాని పోరాటం ఇంకో వైపు కొనసాగుతుందని జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలో నిలిచిన బోగ శ్రావణి అన్నారు. మంగళ వారం ఆమె జగిత్యాలలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆడ దాన్ని నేను - ఆత్మ గౌరవం నిలబెట్టేందుకే జగిత్యాల నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా బిజెపి పార్టీ నుండి పోరాటం చేస్తున్నానని చెప్పారు.

నియోజక వర్గ ప్రజలారా!

నేను గడప - గడప కు మీ ఇంటి ముందుకు వచ్చిన మీ ఆడబిడ్డను నేను, నన్ను ఆశీర్వదించండి... నన్ను ఆదరించండి. ఈ ఎన్నికల్లో గెలిపించి మీకు సేవ చేసే భాగ్యం కల్పించండని ఆమె అభ్యర్థించారు. ఈ దొరల పాలన లో నరకం అనుభవించాను, ఆ నరకం నుండి నాతో పాటు మిమ్మలను అందరినీ బయటకు తీసుకు వచ్చేందుకు గత జనవరి 20న మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి రాజీనామా చేశాను అని పేర్కొన్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఇద్దరూ విమర్శలకే పరిమితం అయ్యారు తప్పా జగిత్యాలకు వారిద్దరూ చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. ఎంతో గొప్పగా చెప్పుకుంటున్న బీఆర్ఎస్ చేసిన వేల కోట్ల అభివృద్ధి ఎక్కడ.. మిగతా 4లో..

## తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

- మార్పు తెలంగాణ నుంచే ప్రారంభం
- జాతీయ రాజకీయాల్లో మార్పులకు ఇక్కడే నాంది
- సంపూర్ణ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు
- మీడియా సమావేశంలో తుమ్మల, పొంగులేటి వెల్లడి



**ఖమ్మం,నవంబర్28 :** తెలంగాణలో జరుగుతున్న ఎన్నికలు రాష్ట్ర రాజకీయాలే కాదు.. జాతీయ రాజకీయాలను కూడా ప్రభావితం చేయబోతున్నాయని కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అభిప్రాయపడ్డారు. మార్పు తెలంగాణ నుంచే రాబోతున్నదని అన్నారు. తెలంగాణలో సంపూర్ణ మెజార్టీతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నదని అన్నారు. ఖమ్మం సాయి గణేష్ నగర్‌లో పొంగులేటి మిగతా 3లో..

## కర్ణాటక లో హామీలు నెరవేర్చని కాంగ్రెస్



- బాండ్ పేపర్లు రాసిచ్చి ఏమి చేస్తారు?
- బిజెపి ప్రభుత్వం వచ్చినంకనే ధరలు పెరిగాయి
- సిలిండర్ ధర తగ్గించి రూ. 400 లకే ఇస్తాం
- అందరికీ బీడీ పెన్షన్లు-ఆడ వారికి రూ.3000
- ఈసారి కూడా 60 వేల మెజారటీ దాటాలే....
- బిఆర్ఎస్ కార్యకర్తలకు ఎమ్మెల్సీ కవిత పిలుపు

3లో..


## దొరల తెలంగాణ కావాలా... ప్రజల తెలంగాణ కావాలా

### జహీరాబాద్ సభలో కాంగ్రెస్ నేత ప్రియాంక

**సంగారెడ్డి,నవంబర్28 :** దొరల తెలంగాణ కావాలో... ప్రజల తెలంగాణ కావాలో తేల్చుకోవాల్సిన సమయం వచ్చిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక అన్నారు. దేశంలో ఫామ్ హౌస్‌లో ఉండి పాలించే ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని విమర్శించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఓవైసీ పోటీ చేస్తారని.. తెలంగాణలో అన్నిచోట్ల ఎందుకు పోటీ చేయరని ప్రశ్నించారు. జిల్లాలోని జహీరాబాద్‌లో పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్‌కు మద్దతుగా నిర్వహించిన కాంగ్రెస్ రోడ్ షోలో అగ్రనేత ప్రియాంక గాంధీ పాల్గొన్నారు. ఈ రోడ్‌షోకు భారీగా కార్యకర్తలు తరలివచ్చారు. జహీరాబాద్‌లో కార్నర్ మీటింగ్‌లో ప్రియాంక ప్రసంగించారు. ఈ సందర్భంగా మిగతా 3లో..



## ప్రజానాడి



## కెసిఆర్‌కు డాటర్ స్ట్రోక్ తప్పదు

- కెసిఆర్‌కు డాటర్ స్ట్రోక్ తప్పదు
- లిక్కర్ స్కామ్‌తో బిజెపికి తలొగ్గిన కెసిఆర్
- కాళేశ్వరం కుంగినట్లే..బిఆర్ఎస్ కుంగడం ఖాయం
- తుమ్మల తులసి మొక్కఅయితే పువ్వాడ గంజాయి మొక్క
- ఖమ్మంలో తుమ్మలతో కలసి నారాయణ ప్రచారం

వివరాలు 2లో..

## బిఆర్ ఎస్ అవకాశాలను దెబ్బతీస్తున్న బిజేపి

- త్రిముఖ పోటీలో లాభపడనున్న కాంగ్రెస్ ?
- అన్నీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ అభ్యర్థులు పాతకాపులే !
- ఒకే సామాజిక వర్గానికి చెందిన వారిదే ఇక్కడ రాజ్యం ?



**జగిత్యాల/సిరిసిల్ల నవంబర్ 28 (ప్రజా మంటలు) :** జగిత్యాల జిల్లాలోని మూడు, రాజన్న సిరిసిల్ల జిల్లాలోని రెండు నియోజక వర్గాలలో ఒకటి ఎస్సి నియోజక వర్గమకాగా మిగిలిన నాలుగు నియోజకవర్గాలలో ఇప్పుడున్న ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు కాగా, మళ్ళీ వారే భారతీయ రాష్ట్ర సమితికి చెందిణ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. కోరుట్ల, సిరిసిల్ల, జగిత్యాలలో బిజెపి వీరికి గట్టి పోటీ ఇస్తుండగా, వేములవాడ, ధర్మపురిలో కాంగ్రెస్ అభ్యర్థుల నుండి బి ఆర్ ఎస్ పోటీ ఎదుర్కొంటుంది. సిరిసిళ్ళలో గతంలో ఓడిపోయిన కె కె మహేందర్ రెడ్డి మళ్ళీ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు. అలాగె కోరుట్లలో కూడా గత ఎన్నికల్లో కలోడిపోయిన అభియారతే పోటీలో ఉన్నారు. రాష్ట్రంలో హాంగ్ ఏర్పడితే తామే కింగ్ లు అవుతామనే లక్ష్యంతో చివరి క్షణంలో రంగంలోకి దిగిన బిజేపి ఈ రెండు జిల్లాలలో బిఆర్ఎస్ పార్టీ విజయావకాశాలను దెబ్బతీస్తుంది. అన్నిచోట్ల త్రిముఖ పోటీ జరగడంతో, అనుకున్నట్లుగా బిజేపి ప్రభుత్వ వ్యతిరేక వోట్లనే కాకుండా, బిఆర్ఎస్ ఓట్లను కూడా చీల్చడం తో రెంటికి చెడ్డ రేవడిగా మారే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. భారతీయ రాష్ట్ర సమితి పార్టీ, వామపక్ష ఉద్యమాలకు నెలవైన ఈ జిల్లాలలో ఒకే సామాజిక వర్గం కొమ్ము కాస్తూ, బలహీన వర్గాలను అణచి వేస్తుందని ప్రచారం చేస్తున్న బిజేపి కూడా వేములవాడ నియోజక వర్గంలో బీసీ అభ్యర్థికి టికట్టు ఇచ్చినట్లే ఇచ్చి, లాక్కొని, బి ఫామ్ మాత్రం అదే సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థికి ఇచ్చింది. కాంగ్రెస్ ఇద్దరు రెడ్లకు, ఒక బీసీకి టిక్కట్టు ఇచ్చింది. ధర్మపురి నియోజకవర్గంలో వ్యక్తిగా ఎంతో మంచి పేరు సంపాదించుకొన్న కొప్పుల ఈశ్వర్ ను కాంగ్రెస్ అభ్యర్థి సానుభూతితో ఓడించాలని చూస్తున్నారు. బిజేపి తరఫున జగిత్యాల నుండి పోటీ చేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ బొగ శ్రావణి, కోరుట్ల నుండి పోటీ చేస్తున్న నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ లు గట్టి పోటీ ఇస్తున్నారు. కోరుట్లలో కాగణరెస్ పార్టీ గెలుస్తుందని మిగతా 3లో..

# తెలంగాణలో మైనార్టీల సంక్షేమానికి కృషి

## కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు ఒరిగిందేమీ లేదు

## మీడియా సమావేశంలో హోంమంత్రి మహ్మూద్ అలీ



**హైదరాబాద్,నవంబర్28 :** తెలంగాణలో గంగా జమున తెహజీబ్ కొనసాగుతున్నదని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. 50 ఏండ్లుగా ముస్లింలకు కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో సెక్యులర్ తెలంగాణ కొనసాగుతున్నదని చెప్పారు. ముస్లిం బిడ్డల కోసం ప్రత్యేక గురుకులాలు ఏర్పాటుచేశామన్నారు. పేద ముస్లిం ఆడబిడ్డలకు షాదీ ముబారక్ ఒక వరమని తెలిపారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మైనార్టీ నేతలతో కలిసి మంత్రి మహమూద్ అలీ మీడియాతో మాట్లాడారు. పేద విద్యార్థులకు కూడా విదేశీ విద్య అందిస్తున్నామన్నారు. 3 వేల మంది విద్యార్థుల విదేశీ విద్యకు సహాయం చేశామని తెలిపారు. మైనార్టీ విద్యార్థుల విదేశీ విద్యకు రూ.20 లక్ష స్కాలర్‌షిప్ ఇస్తున్నామన్నారు. ముస్లింలలో వృత్తిదారులకు రూ.లక్ష మైనార్టీ బంధు సాయం అందిస్తున్నామని వెల్లడించారు.మైనార్టీల సంక్షేమానికి ఏడాదికి రూ.2,200 కోట్ల బ్జడెట్ కేటాయించామన్నారు. ఇది కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలకంటే అనేక రెట్లు ఎక్కవ బ్జడెట్ అన్నారు. అన్ని సంక్షేమ పథకాలు మైనార్టీలకు అందుతున్నాయని చెప్పారు. కులం, మతం చూడకుండా అన్నివర్గాలకు ఈ ప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని వెల్లడించారు. అన్ని మతాలవారి పండుగలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. బీఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావాలని, కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలన్నారు.

# రెండ్రోజుల పాటు విద్యాసంస్థలకు సెలవులు

## మూడ్రోజుల పాటు మద్యం దుకాణాల మూత



**హైదరాబాద్,నవంబర్28 :** తెలంగాణ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో విద్యా సంస్థలకు సెలవు ప్రకటించారు. ఈనెల 30న తెలంగాణలో ఎన్నికలు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో 29,30) తేదీల్లో హైదరాబాద్ పరిధిలోని అన్ని విద్యా సంస్థలకు సెలవు ప్రకటిస్తూ హైదరాబాద్ కలెక్టర్ మంగళవారం ప్రకటించారు. తిరిగి డిసెంబర్ 1న యదావిధిగా విద్యాసంస్థలు నడవనున్నాయని వెల్లడించారు. ఇదిలావుంటే ఎన్నికల నేపథ్యంలో మూడ్రోజుల పాటు మద్యం దుకాణాలను బంద్ చేశారు. బార్లు కూడా బంద అయ్యాయి. మంగళ,బుధ, గురువారాలు వీటిని మూసేసారు. ఈనెల 30న పోలింగ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి భద్రతను పెంచారు. సాయంత్రం 5 గంటలకు ప్రచారం ముగియనుండగా.. నేటి నుంచి 3 రోజులపాటు మద్యం దుకాణాలు మూసివేసారు. పోలింగ్ ముగిసే 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు మద్యం దుకాణాలు క్లోజ్ కానున్నాయి. వైన్స్, బార్లు మూసివేయాలని ఇప్పటికే ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలింగ్‌కు రెండ్రోజల మందు నుంచే మద్యం దుకాణాలు మూసివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆదేశాలు ఉల్లంఘించి మద్యం దుకాణాలు తెరిస్తే లైసెన్స్‌లు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే భారీగా మద్యం, డబ్బులు నియోజక వర్గాలకు చేరినట్లు తెలిసింది. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మద్యం,నగదులను కూడా సరఫరా చేస్తున్నట్లు తెలిసింది.

# తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

## రాజస్థాన్ సిఎం అశోక్ గెహ్లాట్ వెల్లడి

**హైదరాబాద్,నవంబర్28 :** తెలంగాణలో కాంగ్రెస్ అధికారం ఏర్పాటు చేయబోతున్నది రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందన్నారు. ఇక్కడ కాంగ్రెస్ అధికారంలోకి రానుందన్నారు. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రచారం ఉంటే మిజోరం ఎందుకు వెళ్ళలేదని బీజేపీ అగ్రనేతలను ఉద్దేశించి అశోక్ గెహ్లాట్ అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో సర్కార్ ఆటోమోడ్‌లో నడుస్తోందన్నారు. తెలంగాణలో ఆరు గ్యారెంటీలు బాగున్నాయని.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతోందని తెలిసి బీఆర్ఎస్, బీజేపీలు కలిసి పోయాయన్నారు. రాజస్థాన్ లో పేపర్ లీకు కేసులో బాధ్యులపై కఠినంగా వ్యవహరించామన్నారు. ఎన్నికల్లో గెలవడానికి ఈడీని బీజేపీ ప్రయోగిస్తోందని అన్నారు. అవినీతిలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉందని అశోక్ గెహ్లాట్ పేర్కొన్నారు. ఈ ప్రభుత్వం తీరుపై ప్రజల్లో స్పష్టమైన వ్యతిరేకత కానవస్తోందని అన్నారు.

# దళితులకు మూడెకరాల హామీకి గండి

## పేదల వద్ద భూములుంటే తట్టుకోలేరు

## గజ్వేల్ సభలో కెసిఆర్‌పై ఈటెల తూటాలు



**సిద్ధిపేట,నవంబర్28 :** దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్న కేసీఆర్ ఆ భూమి ఇవ్వకపోగా ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్న భూములను లాక్కున్నారని బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ వ్యాఖ్యలు చేశారు. పేదలు, దళితులు భూములు కలిగి ఉండడం సహించలేక పోతున్నారని అన్నారు. కోట్ల విలువైన భూములు వారివద్ద ఉండడాన్ని తట్టుకోలేక పోతున్నారని మండిపడ్డారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో ఏర్పాటు చేసిన మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనంలో ఈటల రాజేందర్, ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ అభ్యర్థి మాట్లాడుతూ.. పేద వాళ్ళను కొట్టి పెద్ద వాళ్లకు పెడుతున్నారని ఆరోపించారు. కొండపాక కలెక్టర్ కార్యాలయం నిమిత్తం 25 ఎకరాల భూమి అవసరం అయితే 350 ఎకరాల భూమిని తీసుకొని మిగతా భూమిని ఎ÷-లాట్లుగా చేసి అమ్ముకున్నారన్నారు. పేద వాళ్లకు కోట్ల విలువ చేసే భూములు ఉండకూడదనే కేసీఆర్ ఉద్దేశమన్నారు. మాదిగ ఉపకులాల వర్గీకరణ కావాలని 30 ఏళ్లుగా పోరాడిందని తెలిపారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల వరకు మాదిగవర్గీకరణ చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో చేసిన అభివృద్ధిని కూడా తమ ఖాతాలలో వేసుకున్న పరిస్థితి కేసీఆర్ దని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ కండువా వేసుకోకపోతే వాళ్లకు ఓటు వేయకపోతే తెలంగాణ గడ్డమీద బ్రతకనివ్వమని, కేసులు పెడతామని బెదిరించే పరిస్థితి ఏర్పడిందన్నారు. చొప్పదొండి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బుడిగే శోభ ఇంట్లో అక్రమ తనిఖీలు చేసిన పోలీసుల వైఖరిని ఖండిస్తున్నామన్నారు. పోలీసులు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని ఈటెల రాజేందర్ పేర్కొన్నారు.

# ముగిసిన కెసిఆర్ ఎన్నికల ప్రచారం

## గజ్వేల సభతో ప్రచారానికి ముగింపు

**గజ్వేల్,నవంబర్28 :** బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ప్రచారం ముగిసింది. అక్టోబర్ 15న హుస్నాబాద్ సభతో ముఖ్యమంత్రి ప్రచారం మొదలైంది. మొత్తం 95 ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొన్నారు. చివరకు ఈరోజు మంగళవారం గజ్వేల్ సభతో సీఎం ఎన్నికల ప్రచారానికి తెరదించారు. ఎన్నికల ప్రచారంలో చివరి రోజు వరంగల్, గజ్వేల్‌లో నిర్వహించిన బహిరంగ సభల్లో కేసీఆర్ పాల్గొన్నారు. ప్రతీ సభల్లోనూ బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం అందించాలని ప్రజలను కోరారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ అంశాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. తెలంగాణ అభివృద్ధి, కాంగ్రెస్ దాష్టీకాన్ని విమర్శిస్తూ వచ్చారు. చేసిన అభివృద్ధి, పదేళ్ల క్రితం తెలంగాణ నేటి తెలంగాణకు మధ్య వ్యత్యాసాన్ని గుర్తించాలని అన్నారు.

# తెలంగాణలో పథకాలతో ప్రజలకు బిఆర్ఎస్ వల

- మధ్య తరగతిని ఆకట్టుకునేలా వడ్డీ మాఫీ పథకం
- పథకాలను విస్తృతంగా ప్రచారం చేసిన బిఆర్ఎస్



**హైదరాబాద్,నవంబర్28 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగింపునకు చేరింది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం పరిసమాప్తం అయ్యింది. ఈ క్రమంలో బిఆర్ఎస్ తమ వాగ్దానాలను ప్రధానంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లే ప్రయత్నం చేసింది. ఇందులో భాగంగా అధికార పార్టీ బీఆర్ఎస్ నేతలు, మంత్రులు ఓట్ల కోసం కొత్త కొత్త హామీలు ఇచ్చాన్నారు. ఇప్పటికే కొనసాగుతున్న పథకాల గురించి చెబుతూనే, వాటికి తోడు వివిధ వర్గాల కోసం కొత్త పథకాలను అమలు చేస్తామంటూ మామీలు గుప్పించారు. ముఖ్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్యాసింజర్ ఆటోలకు పర్మిట్ ఫీజు మాఫీ అని ప్రకటించగా, మంత్రి హరీశ్ రావు గిరిజన బంధు గురించి చెప్పారు. మంత్రి కేటీఆర్ గల్ఫ్ పాలసీ గురించి, గృహలక్ష్మి పథకాలు తేనున్నట్లు చెప్పారు. ఇంటికోసం తీసుకునే రుణాల్లో వడ్డీని ప్రభుత్వం భరించేలా కొత్త పథకాన్ని కెటిఆర్ ప్రకటించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కొద్ది రోజుల క్రితం సీఎం కేసీఆర్ ఆటో డ్రైవర్లకు గుడ్ న్యూస్ చెప్పారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్యాసింజర్ ఆటోలకు ఫిట్ నెస్, పర్మిట్ ఫీజు రద్దు చేస్తామని చెప్పారు. ఫిట్ నెస్ ఫీజు రూ.700, పర్మిట్ ఫీజు రూ.500 రద్దు చేస్తామని స్పష్టం చేశారు. కరీంనగర్ జిల్లా మానకొండూరులో ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ ఈ ప్రకటన చేశారు. ఆటో డ్రైవర్లు ఏడాదికి ఓసారి ఫిట్ నెస్ చేయించుకోవాలి. ఫిట్ నెస్ కు, సర్టిఫికెట్ ఇచ్చేందుకు మొత్తం రూ.1200 అవుతుంది. ఈసారి బీఆర్ఎస్ ప్రభుత్వం వస్తే ఆ ఛార్జీలు రద్దు చేస్తామని ప్రకటించారు. ఎన్నికల్లో గెలిస్తే గిరిజన బంధు ఇస్తామని మంత్రి హరీష్ రావు ప్రకటించారు. పాలకుర్తిలో మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణకు విశ్వ ఖ్యాతి వచ్చింది కేసీఆర్ వల్లే అని అన్నారు. ఇదే అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలని, సీఎం కేసీఆర్ నాయకత్వంతోనే సాధ్యమని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ లు అధికారంలోకి వస్తే ఢిల్లీ కేంద్రంగా పరిపాలన సాగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారికోసం ప్రత్యేకంగా ఒక గల్ఫ్ పాలసీని తీసుకువస్తామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. అధికారంలోకి రాగానే కొత్త సంవత్సరం జనవరిలో గల్ఫ్ పాలసీని అమలులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ప్రధానంగా గల్ఫ్‌లో ఉపాధి కోసం వెళ్లిన వారికి సైతం గల్ఫ్ బీమా కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రైతు బీమా మాదిరిగా రానున్న ప్రభుత్వంలో గల్ఫ్ ప్రవాసీలకు కూడా బీమా అందిస్తామని పేర్కొన్నారు. ఈ గల్ఫ్ బీమా పథకం కింద ప్రతి ఒక్క వ్యక్తికి రూ.5 లక్షల బీమా కవరేజ్ అందుతుందని తెలిపారు. గల్ఫ్ పాలసీలో భాగంగా ఇతర సంక్షేమ కార్యక్రమాలను కూడా కలిపి సమగ్రమైన పాలసీని అమలులోకి తీసుకువస్తామని చెప్పారు. సిరిసిల్ల రోడ్ షోలో కేటీఆర్ ఈ ప్రకటన చేశారు. ఇటీవల హైదరాబాద్ లోని హెచ్ఐసీసీలో క్రెడాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్థిరాస్తి శిఖరాగ్ర సదస్సు 2023 లో కేటీఆర్ కీలక ప్రకటన చేశారు. తెలంగాణలో ప్రతి ఒక్కరికి ఇల్లు అనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని కేటీఆర్ చెప్పారు. కొత్తగా ఇళ్లు కొనాలనుకునే మధ్యతరగతి కుటుంబాల కోసం త్వరలోనే కొత్త పథకం తీసుకురాబోతున్నట్లు కేటీఆర్ తెలిపారు. లోన్ తీసుకుని ఇళ్లు కొనుక్కోవాలనుకునే మిడిల్ క్లాస్ వారి కోసం ఈ పథకాన్ని అమలు చేయాలని చూస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వమే ఆ లోన్‌కు సంబంధించిన వడ్డీని కట్టేలా ప్లాన్ చేస్తున్నట్టు కేటీఆర్ చెప్పారు. మొత్తంగా ఈ పథకాలకు ప్రజలు ఎలా స్పందిస్తారదన్నది చూడాలి.

# తెలంగాణలో లక్షా 30వేల ఉద్యోగాల భర్తీ

- కాంగ్రెస్ రాష్ట్రాల్లో ఒక్క ఉద్యోగం ఎక్కువ ఇచ్చినట్లు చూపండి
- చూపితే వెంటనే ఓట్లు అడగబోం
- కాంగ్రెస్‌కు ఎమ్మెల్సీ కవిత సవాల్




**నిజామాబాద్,నవంబర్28 :** తెలంగాణలో కన్నా ఎక్కడైనా ఒక్క ఉద్యోగం ఇచ్చినా తామో ఓట్లు అడగబోమని ఎమ్మెల్సీ కవిత సవాల్ చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత. ఉద్యోగాల నియామకంలో తెలంగాణ కంటే కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఒక్క ఉద్యోగమైనా ఎక్కువ ఇచ్చినట్టు నిరూపిస్తూ తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానని కవిత అన్నారు. లేకుంటే రాహుల్ గాంధీ కూడా రాజకీయాల నుంచి తప్పుకుంటారా? అందుకు సిద్ధమా...? అని ఛాలెంజ్ చేశారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తన సవాల్ స్వీకరించాలన్నారు. కాంగ్రెస్ మొసలి కన్నీరును నమ్మితే ప్రజలకు కన్నీళ్లే మిగులుతాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. బాండ్ పేపర్ల పేరుతో ఆ పార్టీ సీనియర్ నాయకులు కొత్త డ్రామాకు తెరతీశారని విమర్శించారు. 137 ఏండ్ల చరిత్ర కలిగిన ఆ పార్టీ ఇంత స్థాయికి దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. జీవన్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, భట్టివిక్రమార్క వంటి పెద్ద నాయకులు కూడా బాండ్ పేపర్ రాసివ్వాల్సిన పరిస్థితి ఏర్పడిదంటే ప్రజల్లో ఆ పార్టీ ఎంత విశ్వాసం కోల్పోయిందో అర్థంచేసుకోవచ్చన్నారు. నిజామాబాద్‌లో పార్టీ నాయకుల తో కలిసి ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. కర్ణాటక ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ ఇదేవిధంగా డ్రామా చేసిందన్నారు. 223 సీట్లలో పోటీచేసిన ఆ పార్టీ అభ్యర్థులు హామీలను అమలు చేస్తామని బాండ్ పేపర్లు రాశారని, కానీ వాటిలో ఒక్కటి కూడా సంపూర్ణంగా అమలుచేయలేక పోయారని విమర్శించారు. కర్ణాటకలో మహిళలకు రూ.2 వేల పెన్షన్, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి హామీలను ఇంకా ప్రారంభించ లేదని చెప్పారు. యువనిధి కింది ఇస్తామన్న మొత్తాన్ని కూడా పంపిణీ చేయడం లేదని,బియ్యం పథకానికి తూట్లు పొడిచిందని విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణమని చెప్పి బస్సుల సంఖ్యను భారీగా తగ్గించారన్నారు. రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ విషయంలో ప్రతిపక్షాలు అబద్ధాలను ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ సంస్థ వెల్లడించిన గణాంకాల ప్రకారం బీజేపీ పాలనలో ఉన్న హర్యానా మొదటి స్థానంలో ఉందని, కాంగ్రెస్ అధికారంలోని రాజస్థాన్ రెండో స్థానంలో ఉందని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్, బీజేపీ కలిసి గత ఐదేండ్లలో 21 ఉద్యోగాలు మాత్రమే ఇచ్చాయన్నారు. కానీ, తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం గత పదేండ్లలో 2.30 లక్షల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చిందని చెప్పారు. వాటిలో ఇప్పటికే 1.30 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రైవేటు రంగంలో 30 లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు. రాష్ట్రంలో కొత్తగా 10 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించామని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు చేస్తున్న నిరుద్యోగ మీటింగ్‌లు ఆ పార్టీ రాజకీయ నిరుద్యోగతకు నిదర్శనమన్నారు. వాళ్ల మొసలి కన్నీరును నమ్మితే ప్రజలకు కన్నీ?ళ్లే మిగులుతాయన్నారు. 55 ఏండ్లు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ 6 గంటల కరెంటే ఇచ్చిందని, కానీ తాము వ్యవసాయం, పరిశ్రమలు, ఇండ్లకు 24 గంటల విద్యుత్ ఇస్తున్నామని చెప్పారు.

# తెలంగాణలో మళ్లీ అధికారం మాదే

- ముచ్చటగా మూడోసారి విజయం సాధిస్తున్నాం
- ట్విట్టర్ వేదికగా కెటిఆర్ జోస్యం

**హైదరాబాద్,నవంబర్28 :** తెలంగాణలో ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రాబోతోందని మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఆదిలాబాద్ నుండి అచ్చంపేట దాకా... సిర్పూర్ నుంచి అలంపూర్ దాకా... భద్రాచలం నుంచి జహీరాబాద్ దాకా... తాండూర్ నుంచి చెన్నూర్ దాకా... మధిర నుంచి ముథోల్ దాకా... మక్తల్ నుంచి జుక్కల్ దాకా... తెలంగాణ అంతటా కారు జోరు! మళ్లీ రానున్నది కేసీఆర్ సర్కారు!' అంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణలో తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి ముందు గడచిన 58 ఏండ్లలో జరిగిన పనులు దిగదుడుపేనని స్పష్టమవుతున్నది. ఈ రంగం.. ఆ రంగం అనే తేడా లేకుండా అన్ని రంగాల్లో తెలంగాణ అనేక విజయాలను నమోదు చేసింది. ఈ మేరకు ఆయా రంగాల్లో తెలంగాణ రాష్ట్రం సాధించిన విజయాలను ఎక్స్(ట్విట్టర్) వేదికగా వెల్లడించిన మంత్రి కేటీఆర్, సీఎం కేసీఆర్ నేతృత్వంలో సాధించిన విజయాలతో తెలంగాణ ప్రజానీకం వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్‌కై జై కొడుతున్నట్లు తెలిపారు.'గడచిన తొమ్మిదేళ్లలో కేసీఆర్ నేతృత్వంలో జరిగిన అభివృద్ధి, అంతకుముందు 58ఏళ్లలో జరిగిన పనులను చూడండి. అభివృద్ధికి ఓటెయ్యండి? కారు గుర్తుకు ఓటెయ్యండి.' అని కేటీఆర్ పేర్కొన్నారు. గతంలో 11దఫాలు కాంగ్రెస్, టీడీపీ పాలనలో జరిగిన పనులు, రెండు దఫాల్లో టీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని ఆయన వివరించారు. ఫలితంగా ఆదిలాబాద్ నుంచి అచ్చంపేట దాక.., సిర్పూర్ నుంచి అలంపూర్ దాక, భద్రాచలం నుంచి జహీరాబాద్ దాక.., తాండూరు నుంచి చెన్నూర్ దాక, మధిర నుంచి ముథోల్ దాక, మక్తల్ నుంచి జుక్కల్ దాక, తెలంగాణ అంతటా కారు జోరు కొనసాగుతున్నదని, మళ్లీ కేసీఆర్ సర్కారే రానున్నదని కేటీఆర్ ధీమా వ్యక్తంచేశారు. వివిధ రంగాల్లో గతంలో జరిగిన పనులు, గడచిన తొమ్మిదేళ్లలో సాధించిన ప్రగతితోపాటు వచ్చే ఎన్నికల్లో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే చేపట్టనున్న కొత్త పథకాలను ఆయన వివరించారు.

# కెసిఆర్‌కు డాటర్ స్ట్రోక్ తప్పదు

- కెసిఆర్‌కు డాటర్ స్ట్రోక్ తప్పదు
- లిక్కర్ స్కామ్‌తో బిజెపికి తలొగ్గిన కెసిఆర్
- కాళేశ్వరం కుంగినట్లే..బిఆర్ఎస్ కుంగడం ఖాయం
- తుమ్మల తులసి మొక్కఅయితే పువ్వాడ గంజాయి మొక్క
- ఖమ్మంలో తుమ్మలతో కలసి నారాయణ ప్రచారం

**ఖమ్మం,నవంబర్28 :** అందరికీ సన్ స్ట్రోక్ ఉంటే.. కేసీఆర్‌కు మాత్రం డాటర్ స్ట్రోక్ అంటూ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం రఘునాథ పాలెం మండలం బాలపేటలో కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో నారాయణ పాల్గొని ప్రసంగించారు. లిక్కర్ స్కాం వల్ల బీజేపీకి కేసీఆర్ తలొగ్గారన్నారు. కేసీఆర్ తుమ్మ ముళ్ళు వ్యాఖ్యలు చేశారు కానీ తుమ్మల తులసి మొక్క లాంటోడని అన్నారు. ఖమ్మంలో తులసి మొక్కకు గంజాయి మొక్క మధ్య పోటీ అంటూ వ్యాఖ్యలు చేశారు. పువ్వాడ అజయ్ గంజాయి మొక్క లాంటోడని.. పువ్వాడకు సీపీఐ పార్టీ ఓట్లు వేయదని అందుకు తనది గ్యారంటీ అని స్పష్టం చేశారు. తుమ్మల నలభై ఏళ్లుగా పరిచయమన్నారు. ఒక్క దెబ్బకు మూడు పిట్టలు అన్నట్టుగా.. కాంగ్రెస్‌కు ఓటేస్తే బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎంకు చెంపపెట్టు అని సీపీఐ నేత అన్నారు. కాళేశ్వరం మునిగిందని కల్వకుంట్ల కుటుంబం ఖజానా నిండిందని విమర్శించారు. దళిత బంధుపై రాజకీయం తప్ప రైతులపై ప్రేమ కాదన్నారు. యువత, మహిళలు, రైతులు కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా ఉన్నారని తెలిపారు. అహంభావంలో నెంబర్ వన్ కేసీఆర్.. నెంబర్ టూ కేటీఆర్.. నెంబర్ త్రీ పువ్వాడ అజయ్ అని అన్నారు. కేసీఆర్ నిరాహార దీక్ష నిజమైంది కాదని... చావు లేకుండా మందులు ఇచ్చారని అన్నారు. ప్రశ్నించే గొంతులు నొక్కే కేసీఆర్ పాలన తరమికొట్టాలని అన్నారు. కేసీఆర్ ఓడిపోతారు ఇక ఫార్మ్ హోస్‌కే పరిమితమన్నారు. కేసీఆర్‌ను పదేళ్లుగా ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. మోదీ, కేసీఆర్, జగన్ ముగ్గురూ దొంగలే అని విమర్శించారు. కోదండ రామ్‌ను పక్కన పెట్టారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు.

# కార్మికుల సమస్యలకు పరిష్కారం చూపుతా

## ప్రభుత్వం రాగానే ప్రత్యేకంగా భేటీ ఏర్పాటు చేస్తా

## పారిశుద్య, కాంట్రాక్ట్ కార్మికులతో భేటీలో రాహుల్

**హైదరాబాద్,నవంబర్28 :** పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ అన్నారు. కాంగ్రెస్ గెలవగానే.. కార్మికులతో సీఎం సమావేశం అవుతారన్నారు. వారి సమస్యలపై చిత్తవుద్ధితో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణలో ప్రచారానికి చివరి రోజైన మంగళవారం డెలివరీ బాయ్స్, ఆటో డ్రైవర్లు, జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య కార్మికులు, గిగ్ వర్కర్లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ.. తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ కాంట్రాక్టు ఉద్యోగులను అధికారులు వేధిస్తున్నారని సిబ్బంది ఆరోపించారు. తమకు డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామని ఇవ్వలేదన్నారు. కాంట్రాక్టర్లు 11 గంటలు పనిచేయిస్తున్నారని కార్మికులు తెలిపారు. సదుపాయాలు అడిగితే ఉద్యోగం మానేయమంటున్నారని ఆవేదన చెందారు. డెలివరీ బాయ్స్, క్యాబ్, ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ.. పోలీసులు చలాన్లతో వేధిస్తున్నారన్నారు. తరచూ ప్రమాదాల బారినపడుతున్నామని డెలివరీ బాయ్స్ సైతం తమ బాధను రాహుల్‌కు చెప్పారు. సంపాదించినదంతా డీజీల్, పెట్రోల్‌కే సరిపోతుందని ఆటోడ్రైవర్లు అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సదుపాయాలు కల్పించాలని డెలివరీ బాయ్స్ విజ్ఞప్తి చేశారు. తమకు ప్రమాద బీమా కల్పించాలని డెలివరీ బాయ్స్ రాహుల్ గాంధీని కోరారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని రాహుల్ గాంధీ వారికి హామీ ఇచ్చారు.ఖైరతాబాద్‌లో కాంట్రాక్ట్ కార్మికులతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మంగళవారం ఉదయం భేటీ అయ్యారు. డ్రైవర్స్, డెలివరీ బాయ్స్, శానిటరీ వర్కర్లు, హెల్త్ వర్కర్లతో కాంగ్రెస్ అగ్రనేత ముఖాముఖి నిర్వహించారు. డెలివరీ బాయ్స్ తమ కష్టాలు మొరపెట్టుకున్నారు. రోజుకు ఎంత డబ్బు వస్తుందని రాహుల్ ఆరా తీశారు. తమకు టూ వీలర్స్ ఇప్పించాలని, పెట్రోల్ రేట్ తగ్గించాలని డెలివరీ బాయ్స్ కోరారు. అటు సానిటరీ వర్కర్లు, హెల్త్ వర్కర్లు కూడా తమ సమస్యలను రాహుల్ ముందు ఏకరుపెట్టారు. ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎంత కష్టపడినా గిట్టుబాటు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గంటల కొద్దీ పని చేసినా తగినంత వేతనం రావడం లేదని సానిటరీ వర్కర్లు చెప్పుకొచ్చారు. ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్నా పర్మినెంట్ చేయలేదని తెలిపారు. తమపై దయచూపి పర్మినెంట్ చేయాలని రాహుల్‌కు సానిటరీ వర్కర్లు వినతి చేశారు. తెలంగాణ సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని కాంట్రాక్ట్ వర్కర్లు వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తమ సమస్యలు తీర్చాలని రాహుల్ గాంధీని కోరారు. గత పదేళ్లుగా తమ సమస్యలు తీరడం లేదని క్యాబ్ డ్రైవర్లు తెలిపారు. సంక్షేమ ఫలాలు బీఆర్ఎస్ కార్యకర్తలకే అందుతున్నాయని అన్నారు. సంపాదించింది అంతా పెట్రోల్, డీజిల్‌కే పోతోందని.. చలానాలతో ట్రాఫిక్ పోలీసులు వేధిస్తున్నారని ఆటో డ్రైవర్లు వాపోయారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మీ అందరి సమస్యలపై సీఎంతో మాట్లాడుతానని.. అన్నింటినీ పరిష్కరిస్తామని కాంట్రాక్ట్ కార్మికులకు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు.



# రాష్ట్రంలో బిఆర్ఎస్‌కు తిరుగులేదు

## మళ్లీ వచ్చేది కెసిఆర్ ప్రభుత్వమే: సబిత



**రంగారెడ్డి,నవంబర్28 :** దేశంలో కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బీఆర్ఎస్ పార్టీ మారిందని, సీఎం కేసీఆర్ మరోసారి సీఎం కాబోతున్నారని గ్రహించి తెలంగాణపై ఆ పార్టీ అగ్ర నేతలు దండయాత్ర చేస్తున్నారని మహేశ్వరం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. ఓటు వేయడానికి వెళ్లే ముందు రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని..సీఎం కేసీఆర్‌ను గుర్తుచేసుకోని.. వెళ్లి ఓటెయ్యాలని కోరారు. మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడారు. మహేశ్వర నియోజకవర్గంలో సీఎం కేసీఆర్ సహకారంతో తాను చేసిన అభివృద్ధి గెలిపిస్తుందన్నారు. అలాగే పెరిగిన నిత్యావసర ధరలు.. గ్యాస్ సిలిండర్ పై పెరిగిన ధరలను గుర్తుచేసుకొని ఓటేయ్యాలని సూచించారు. బడంగ్‌పేట్, మీర్‌పేట్, జల్‌పల్లి మున్సిపాలిటీలో తోపాటు నియోజకవర్గంలో ఇంటింటికి తాగునీరు డ్రైనేజీ, రోడ్ల సౌకర్యాన్ని కల్పించినట్లు తెలిపారు. గత పదేళ్లలో దేశంలో ఏ రాష్ట్రం జరగనంత అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ వల్ల జరిగిందన్నారు. తాను నియోజకవర్గం ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరించాను. మరోసారి కారుగుర్తుకు ఓటేసి గెలిపించాలన్నారు.

# తెలంగాణలో కాంగ్రెస్‌దే అధికారం

(మొదటిపేజీ తరువాయి)

శ్రీనివాస రెడ్డి, సీపీఐ నారా యణతో కలిసి తుమ్మల నాగేశ్వరరావు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రజలకిచ్చిన మాట సోని యా నిలబెట్టుకుని తెలంగాణ ఇచ్చారు. రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది. దేశంలోనే అత్యంత ధనవంతుడైన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో సహజ వనరులను దోచుకున్నారు. చివర కు ఆ కుటుంబం లిక్కర్‌ను కూడా వదిలిపెట్టలేదు. రాష్ట్రంలో ఉన్న సహజ సంపదనంతా దోచుకున్నారు. అధికారంలో ఉన్నా లేకపోయినా జిల్లా అభివృద్ధికి కృషి చేశాం. మీ అందరి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా మేము రాబోయే రోజుల్లో నడుచుకుంటాం. కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చి కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వెల్లడించారు. సిపిఐ తెలంగాణ రాష్ట్ర ప్రజల విముక్తి కోసం పోరాడుతోందని, ఈ ఎన్నికలలో ఒక్క సీటు తీసుకుని 118 సీట్లలో సిపిఐ నేతలు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేస్తున్నారని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పొంగులేటి మాట్లాడుతూ తెలంగాణలో బెదిరింపులకు భయపడకుండా ప్రలోభాలకు లొంగకుండా నిజాలు నిర్భయంగా ప్రజలకు తెలియజేస్తున్న మీడియా సంస్థలు, ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. నరరూప రాక్షసుడి పాలన అంతమొందించాలని అన్ని పార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు తెలిపాయన్నారు. ఇక వార్ వన్ సైడ్ అని, కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంశివరావుతో సహ అందరు కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం చిత్తశుద్ధితో కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేస్తున్నారు. ఆర్టీసీని అడ్డం పెట్టుకుని దుర్మార్గాలకు, దోపిడీకి పాల్పడ్డారని, ఆర్టీసీ కార్మికులు ఆందోళనలో ఉన్నారని, సింగరేణి కార్మికులను కంటికిరెప్పలా కాపాడుకుంటామని పొంగులేటి అన్నారు. రైతు బంధును అడ్డం పెట్టుకుని సీఎం కేసీఆర్ డ్రామాలు ఆడుతున్నారని, నోటిఫికేషన్‌కు ముందు ఎందుకు రైతు బంధు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. దుర్మార్గంగా కాంగ్రెస్ పార్టీపై బురదజల్లుతున్నారని, రైతు బంధు అడ్డుకున్నారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. హరీష్ రావు వ్యాఖ్యలవల్లే ఎలక్షన్ కమిషన్ రైతు బంధు నిలిపి వేసిందని, దీనికి హరీష్ రావే కారణమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతన్నలను మోసం చేస్తోందని పొంగులేటి విమర్శించారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ నేత ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేస్తారని, డిసెంబర్ నెలాఖరులోగా రైతుల ఖాతాలలో నగదు జమచేస్తామని స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ మానస పుత్రికని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ ఇచ్చి తీరుతుందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. పాలేరు నియోజకవర్గంలో తనను ఓడించటానికి ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని చేశారని, వందల కోట్ల అవినీతి సొమ్ము విచ్చలవిడిగిగా వెదజల్లుతున్నారన్నారు. పాలేరులో కేసీఆర్ ఆటలు సాగవని, తాను గెలవడం ఖాయమని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యాఖ్యానించారు.

# దొరల తెలంగాణ కావాలా... ప్రజల తెలంగాణ కావాలా

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి పాటకు ప్రియాంక గాంధీ స్టెప్పులేసి అందరినీ ఉత్సాహపరిచారు. అక్రమాలతో దేశంలో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ధనిక పార్టీలుగా మారాయన్నారు. రూ.16 వేల కోట్లతో విమానాలు, అదాని రుణాలు మాఫీ చేసే మోడీకి పేదల రుణాల మాఫీ గుర్తుకు రాదని విమర్శించారు. కరోనా సమయంలో దేశ ప్రజలు అల్లాడితే మోడీ ఆదుకోవడంలో విఫలం అయ్యారన్నారు. తెలంగాణలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలు అమలు చేస్తామని అన్నారు. రెండు లక్షల వరకు ఏకకాలంలో రైతుల రుణాలు మాఫీ చేస్తామని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ 24 గంటలు పనిచేస్తుందన్నారు. సీఎం కేసీఆర్‌కు బై బై చెప్పే సమయం ఆసన్నం అయిందని ప్రియాంక గాంధీ వ్యాఖ్యలు చేశారు.

# ఎన్నికల నిర్వహణలో కట్టుదిట్టమైన చర్యలు

(మొదటిపేజీ తరువాయి)

రాష్ట్ర వ్యాప్తంగా 60వేల బ్యాలెట్ యూనిట్లు, అదనంగా మరో 14వేలు ఎలక్షన్ కమిషన్ ఏర్పాటు చేస్తోంది. ఈ నెల 30వ తేదీ పోలింగ్ నిర్వహించి, డిసెంబర్ 3వ తేదీన కౌంటింగ్ నిర్వహించనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి గడువు ముగియడంతో అభ్యంతరకర, రాజకీయపరమైన, బల్క్ ఎస్ఎంఎస్‌ల ప్రసారంపై ఎన్నికల అధికారులు నిషేధం విధించారు. వీటి ప్రసారాలపై నిశితంగా పర్యవేక్షించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈనెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు 48 గంటల ముందు నుంచే రాజకీయపరమైన ఎస్ఎంఎస్‌ల ప్రసారాలను కేంద్ర ఎన్నికల కమిషన్ నిలిపివేయాలని ఆదేశించినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారులు తెలిపారు. ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఎన్నికల కమిషన్ ఆదేశాలు, సూచనలను ఉల్లంఘించేలా ఎస్ఎంఎస్‌లు పంపరాదని సూచించారు. ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే విచారణ జరిపి భారత శిక్షాస్మృతి ప్రజాప్రాతినిధ్యం చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్ఎంఎస్‌లు పంపేందుకు అయ్యే ఖర్చును కూడా పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడించారు. మరోవైపు పోలింగ్ కోసం రాష్ట్ర వ్యాప్తంగా పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టినట్లు రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ తెలిపారు. గురువారం ఉదయం 7 గంటలకు రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ మొదలవనుంది. రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ కోలాహలం నెలకొంది. రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ స్లిప్పుల పంపిణీ కొనసాగుతోంది. ఓటర్ స్లిప్పుతోపాటు ఓటరు గుర్తింపు కార్డ్ తీసుకెళ్లి ఓటర్లు అందరూ ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. అయితే కారణాలు ఏమైనా కొంతమంది వద్ద ఓటరు ఐడీ కార్డులు లేకపోవచ్చు. అలాంటి వారు కూడా నిస్సందేహంగా ఓటు వేయవచ్చు. అయితే పోలింగ్ బూత్‌కు ప్రభుత్వ ఆమోదం ఉన్న 14గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి దానిని పోలింగ్ బూత్‌కి తీసుకెళ్తే సరిపోతోంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమరం చివరి అంకానికి చేరుకుంది. నవంబర్ 30న 119 అసెంబ్లీ స్థానాలకు పోలింగ్ జరగనుంది. ఓటింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ రాజకీయ పార్టీల ఉత్కంఠ పెరుగుతోంది. తమ ప్రాంతంలో వీలైనంత ఎక్కువ మంది ఓటింగ్‌లో పాల్గొనేలా పార్టీ కార్యకర్తలు కృషి చేస్తున్నారు.ఎన్నికల సంఘం కూడా ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తోంది. ప్రజల్లో అవగాహన కల్పిస్తోంది. 2018లో మొత్తం 2,56,94,443 మంది ఓటర్లు ఉండగా, వారిలో 2,04,70,749 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం రాష్ట్రంలో 79.7 శాతం ఓటింగ్ నమోదైంది. 2018లో అత్యధిక, అత్యల్ప ఓటింగ్ జరిగిన మూడు అసెంబ్లీ స్థానాలు ప్రాధాన్యం సంతరించుకుంది. 2018లో తెలంగాణలోని పాలేరు అసెంబ్లీ స్థానంలో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. ఇక్కడ ఓటింగ్ శాతం 92.1 శాతం నమోదైనట్లుగా ఈసీ లెక్కలు చెబుతున్నాయి. ఈ అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం 2,08,659 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో మొత్తం 1,92,164 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియో గించుకున్నారు. 2018లో మధిర అసెంబ్లీ స్థానంలో 92.0 శాతం ఓటింగ్ జరిగింది. ఇక్కడ మొత్తం 2,03,240 మంది ఓటర్లు ఉండగా.. వీరిలో 1,86,943 మంది ఓటు వేశారు. అలేర్ నియోజకవర్గంలో 91.5 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక్కడ మొత్తం 2,09,345 మంది ఓటర్లు ఉండగా.. 1,91,481 మంది తమ ఓటు హక్కును వినియోగిం చుకున్నారు. మలక్‌పేట అసెంబ్లీ స్థానంలో 42.4 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక్కడ నమోదైన ఓటర్ల సంఖ్య 2,93,487 కాగా.. కేవలం 1,24,315 మంది మాత్రమే ఓటు వేశారు. యాకుత్‌పురా అసెంబ్లీ స్థానంలో 42.5 శాతం ఓటింగ్ నమోదైంది. ఈ స్థానంలో నమోదైన ఓటర్లు 3,33,577 కాగా.. కేవలం 1,41,839 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. నాంపల్లి నియోజకవర్గంలో 45.5 శాతం ఓటింగ్ నమోదైంది. ఇక్కడ మొత్తం ఓటర్లు 3,03,521 కాగా, 1,37,972 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# తెలంగాణ ఉద్యమానికి అండగా నిలిచిన గడ్డ సిద్దిపేట

- ఎమ్మెల్యేగా గెలిపించి సిఎంను చేసిన గడ్డ గజ్వేల్
- దేశానికి ఆదర్శంగా గజ్వేల్‌ను తీర్చిదిద్దాను
- ప్రతి ఒక్కరూ ఇక్కడి అభివృద్ధిని గుర్తిస్తున్నారు
- మరింతగా అభివృద్ధితో ముందుకు సాగేలా చేస్తా
- గజ్వేల్ ప్రజాశీర్వాద సభలో సిఎం కెసిఆర్



**గజ్వేల్,నవంబర్28 :** తెలంగాణ ఉద్యమాన్ని ప్రారంభించిన తర్వాత ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు తనకు బలాన్ని ఇచ్చిన గడ్డ సిద్దిపేట అయితే... ఆ తర్వాత.. సాధించిన తెలంగాణను తీర్చిదిద్దడం కోసం తనను ఎమ్మెల్యేను చేసి, రాష్ట్ర ముఖ్యమంత్రిని చేసిన గడ్డ ఈ గజ్వేల్ అని సిఎం కెసిఆర్ అన్నారు. గజ్వేల్ నా గౌరవాన్ని పెంచింది. నన్ను ఈ స్థాయికి తెచ్చింది. గత తొమ్మిదిన్నర ఏండ్లుగా నేను గజ్వేల్ ప్రాంతం అభివృద్ధికి శాయశక్తులా కృషి చేశాను. ఇప్పుడే పెద్దలు ప్రతాపరెడ్డి గారు మీకు అన్నీ వివరించారు. నేను మళ్లా అవన్నీ చెప్పాల్సిన అవసరం లేదు. గతంలో మంచి నీళ్ల కోసం నానా ఇబ్బందులు పడిన గజ్వేల్‌కు శాశ్వతంగా ఆ బాధ తీరిపోయింది. సాగు నీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడిన గజ్వేల్‌కు ప్రాజెక్టులు, కాలువలు రావడంతో ఆ బాధ కూడా తీరిపోయింది' అని సీఎం అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గాన్ని పొగడ్తల్లో ముంచెత్తారు. గజ్వేల్ నియోజక వర్గంపై తనకు ఉన్న అభిమానాన్ని, మమకారాన్ని చాటుకున్నారు. గజ్వేల్ తన గౌరవాన్ని పెంచిందని, తనను ఈ స్థాయికి తెచ్చిందని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం గజ్వేల్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో సీఎం ప్రసంగించారు. 'మన గజ్వేల్‌కు రైలు వస్తదని ఎన్నడూ అనుకోలేదు, కానీ రైలు కూడా వచ్చేసింది. గజ్వేల్ ఒక గుర్తింపు కలిగిన నియోజకవర్గంగా ఎదిగింది. ఇతర దేశాలు, రాష్ట్రాల నుంచి గజ్వేల్ మోడల్ అభివృద్ధిని చూడటానికి వస్తున్నరు. మన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కావచ్చు, మన అడవుల పునరుద్ధరణ కావచ్చు, మన మల్లన్నసాగర్ ప్రాజెక్టు కావచ్చు.. ఇట్ల అనేక రకాల పనులను చూడటానికి ఇయ్యాల గజ్వేల్‌కు వస్తున్నరు. మిషన్ భగీరథ పథకాన్ని గురించి తెలుసుకోవడానికి కోమటిబండకు రాని రాష్ట్రమే భారత దేశంలో లేదు. అన్నింటికంటే ముఖ్యంగా ఇప్పుడు మనం తాగుతు న్నది, సాగుకు వినియోగిస్తున్నది మనందరం ఎంతో పవిత్రంగా భావించే గోదావరి జలాలు. ఇలా ఒక రోల్ మోడల్‌గా గజ్వేల్ ఎదిగింది. అయితే ఇప్పటికే అయ్యింది చాలా గొప్ప అని మనం సంతోషపడితే కాదు, ఇంకా చాలా అభివృద్ధి కావాల్సి ఉందని సీఎం చెప్పారు. గత 24 ఏండ్లుగా తెలంగాణ ఆశగా, శ్వాసగా బతుకుతున్నానని ముఖ్యమంత్రి కేసీఆర్ స్పష్టం చేశారు. గజ్వేల్ నుంచి మీరు అవకాశం ఇచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి పంపిస్తే ఈ రాష్ట్రం కోసం కష్టపడ్డాను, కృషి చేశాను. అవన్నీ ప్రజల కండ్ల ముందు కనబడుతున్నాయి అని కేసీఆర్ తెలిపారు. ఈ నియోజకవర్గం నుంచి కేసీఆర్ పోటీలో ఉన్నారు.ఈ ఎన్నికల్లో ఇది నా చివరి సభ.. ఇది 96వ సభ. తెలంగాణ రాష్ట్రం గురించి కూడా ఒకసారి చెప్పాలి. గజ్వేల్ నుంచి మీరు అవకాశం ఇచ్చి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసి పంపిస్తే ఈ రాష్ట్రం కోసం కష్టపడ్డాను. కృషి చేశాను. అవన్నీ ప్రజల కండ్ల ముందు కనబడుతున్నాయి. ఇక్కడ వచ్చేటటువంటి ట్రిపుల్ ఆర్ కూడా మన గజ్వేల్ మీదుగానే రాబోతుందని సంతోషంగా తెలియజేస్తున్నా. 24 ఏండ్లుగా తెలంగాణనే ఆశగా, శ్వాసగా బతుకుతున్నాను. ఆ విషయం మీ అందరికి తెలుసు అని కేసీఆర్ పేర్కొన్నారు. ఉద్యమ సందర్భంలో తెలంగాదణ ఎట్ల తేవాలని ఆరాట పడ్డాను. పోరాటం చేశాను. కాంగ్రెస్ పార్టీ మోసం చేసినా తట్టుకోని, నిలబడి, మొండిగా, చివరకి మళ్లీ ధోకా చేశారని గుర్తించి, ఇక తప్పదనే నమ్మకానికి వచ్చి కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో అని ఆమరణ దీక్ష చేస్తే, 33 పార్టీలు మనకు అండగా వస్తే అప్పుడు దిగొచ్చింది ఈ కాంగ్రెస్ పార్టీ. ఇవాళ కాంగ్రెస్ పార్టీ అనేక విషయాలు మాట్లాడుతోంది. మేం గెలిస్తే మళ్ల ఇందిరమ్మ రాజ్యం తెస్తమని చెబుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం ఎవరికి కావాలి ఇప్పుడు. అసలు నాకర్థం కాదు. ఇందిరమ్మ రాజ్యం సక్కగా ఉంటే ఎన్టీ రామారావు పార్టీ పెట్టి 2 రూపాయాలకే కిలో బియ్యం ఎందుకు ఇయ్యాల్సి వచ్చింది. అప్పటి వరకు మన రాష్ట్రం ఆకలి కడుపుతోనే ఉన్నది కదా..? ఇందిరమ్మ రాజ్యంలో ఎమర్జెన్సీ రోజులు వచ్చాయి. ఇందిరమ్మ రాజ్యంలోనే కదా ఎన్‌కౌంటర్లు, రక్తపాతం జరిగింది. మన తెలంగాణ ఉద్యమంలో 1969లో 400 మందిని కాల్చి చంపింది. ఇవన్నీ కావాలని మళ్లీ కోరుతున్నారు. ఇది ఎట్ల ఉందంటే తద్దినం ఉందని భోజనానికి పిలిస్తే రోజు మీ ఇంట్లో ఇట్లనే జరగాలని అన్నడట యెన్కటికి ఒకడు. ఇప్పుడు ఆ కాంగ్రెస్ గెలిచేది లేదు సచ్చేది లేదు. కానీ గెలిస్తే మటుకు ఇందిరమ్మ రాజ్యం తెస్తమని మాట్లాడుతున్నారు అని కేసీఆర్ ధ్వజమెత్తారు. బిజెపి ఒక్కటంటే ఒక్క పనిచేయని దానికి ఎందుకుఓటేయాలనిఅన్నారు. బిజెపికి ఓటేసి తప్పు చేయొద్దన్నారు.

# పోలింగ్ రోజు కార్యాలయాలకు సెలవులు

- ప్రభుత్వ,ప్రైవేట్ సంస్థలు విధిగా సెలవు ఇవ్వాలి
- ఆదేశాలు ఇచ్చిన ఎన్నికల అధికారి వికాస్ రాజు
- సెలవు ఇవ్వని సంస్థలపై చట్టప్రకారం చర్యలు
- నగరంలో అమల్లోకి వచ్చిన 144 సెక్షన్

**హైదరాబాద్,నవంబర్28 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమైంది. మరో రెండు రోజుల్లో అంటే.. నవంబర్ 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల కోసం అధికారులు ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో 30వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలు, ఐటీ కంపెనీలు సెలవు ప్రకటించాలని ఎన్నికల ప్రధాన అధికారి ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అన్ని సంస్థలు సెలవు ఇవ్వాని ఆదేశించారు. సెలవు ఇవ్వని సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గత ఎన్నికల వేళ కొన్ని సంస్థలు సెలవు ఇవ్వనట్లు తమకు ఫిర్యాదులు అందినట్లు సీఈవో తెలిపారు. ఈ మేరకు ఈ ఎన్నికలకు అన్ని సంస్థలు సెలవు ఇచ్చాయో లేదో పరిశీలించాలని కార్మిక శాఖకు ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు ఎన్నికల దృష్ట్యా హైదరాబాద్ నగరంలోని అన్ని విద్యాసంస్థలకు రెండు రోజులు సెలవు ప్రకటించిన విషయం తెలిసిందే. బుధ, గురువారాల్లో జిల్లా పరిధిలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. నవంబర్ 30వ తేదీన తెలంగాణ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ రోజున అంతా ఓటు హక్కు వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ సూచించారు. ఎన్నికలు జరిగే రోజున తెలంగాణలోని అన్ని ప్రైవేటు సంస్థలు, ఐటీ కంపెనీలు సెలవు ప్రకటించాలని సీఈవో వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఆ కంపెనీలు హాలిడే ప్రకటించాలన్నారు. సెలవు ఇవ్వని సంస్థలు, కంపెనీలపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తంలో జరిగిన ఎన్నికల్లో కొన్ని ఐటీ, ప్రైవేట్ కంపెనీలు సెలవు ఇవ్వలేదని తమకు ఫిర్యాదులు వచ్చాయన్నారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు, 2019 లోక్‌సభ ఎన్నికల రోజున సంస్థలు సెలవులు ఇవ్వకపోవడంతో ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. నవంబర్ 30న ఎన్నికల రోజు అన్ని సంస్థలు హాలిడే ఇస్తున్నాయో లేదో పరిశీలించి, సెలవు ఇవ్వని కంపెనీ యాజమాన్యంపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖకు తెలంగాణ సీఈవో వికాస్ రాజ్ ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నవంబరు 29, 30 తేదీల్లో పాఠశాలలకు ప్రభుత్వం సెలవు ప్రకటించింది. గరంలోని పలు విద్యాసంస్థల్లో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నవంబరు 29న ఆయా పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామగ్రిని తరలించన్నారు. ఈ నేపథ్యంలో విద్యాసంస్థలకు రెండు రోజుల పాటు సెలవు ప్రకటించారు. డిసెంబర్ 1న మళ్లీ స్కూళ్లు, కాలేజీలూ తెరచుకోనున్నాయి. తెలంగాణలో ఎన్నికల ప్రచారం ముగిసింది.

హైదరాబాద్ నగరంలో 144 సెక్షన్ అమల్లోకి వచ్చిందని సీపీ సందీప్ శాండిల్య తెలపారు. ఎన్నికల ముగిసే వరకు మద్యం దుకాణాలు బంద్ ఉంటాయని పేర్కొన్నారు. మూడు రోజులపాటు మద్యం అమ్మకాలు నిలిపివేస్తూ హైదరాబాద్ సీపీ నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల ముగిసేవరకు 144 సెక్షన్ కొనసాగు తుందని సీపీ వెల్లడించారు. ఐదుగురికి మించి ఎక్కడైనా గుమ్మిగడితే చర్యలు తప్పవని సీపీ తెలిపారు. బార్లు, వైన్ షాపులు, పబ్బులు మూసివేయాలని సీపీ ఆదేశాలు ఇచ్చారు. మూడు రోజులపాటు మద్యం అమ్మకాలపై ఆంక్షలు విధించారు.

# బిఆర్ ఎస్ అవకాశాలను దెబ్బతీస్తున్న బిజేపి

(మొదటిపేజీ తరువాయి)



అనుకొన్నా, ధర్మ పురి అరవింద్, బలమైన మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారు కావడమే కాకుండా, ఏం పి గా గత నాలు గున్నర సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో పార్టీని బాలపరుచుకోవాడమ్సే, జగిత్యాల లో బోగ శ్రావణి పార్టీలో చేరడానికి సహకరించడమే కాకుండా, పార్టీ తీకకట్టు ఇప్పించగలగడం కూడా ఆయనకు బలహీన వర్గాల లో పట్టు సాధించేలా చేసింది. కానీ వెఉలవాడ టిక్కట్టు బలహీన వర్గాల అభ్యర్థి తుల ఉమ కు ఇప్పించలేక పోవడం, ఆమె ఈటల రాజేందర్ వర్గం అనే పేరిట దూరం చేసుకోవడం, కొంత మేర ఆయనకు నష్టం కలిగించింది. గత 30 ఏళ్లుగా కోరుట్ల, మెటుపల్లీ రాజకీయాలలో తిశతావేసిన పెద్దాయణగా పేరున్న కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, తనాయుని ఒత్తడికి లొంగి, ఈ సారి కొడుకు డా. సంజయ్ ని పోటీలో దించారు. కానీ ఆయన ప్రభావం కోరుట్ల నియోజకవర్గంలో అంతగా కనబడడం లేదనే చెప్పాలి. అందుకే విద్యాసాగర్ రావు సహనం కోల్పోయి బలహీన వర్గాల ప్రజలను అవహేళన చేస్తూ మాట్లాడరనే ప్రచారం జరుగుతుంది. రెండు సార్లు ఓడిపోయిన జువ్వాడి నర్సింగరావు ఇక్కడ స్థానికేటారుడి కావడం, పదేళ్ళ క్రితం నాటి తన తండ్రి రత్నాకర్ రావు పేరును వాడుకొని గెలవాలని ప్రయత్నించినా, బిజెపి వల్ల ఆయన గెలువలేకపోతున్నాడానే ప్రజలు భావిస్తున్నారు. సిరిసిల్లలో బిజెపి స్థానికేటారురాలైన రుద్రమరెడ్డి అయినా గట్టిపోటీ ఇస్తుంది. అలాగే స్థాయికికులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేయడంతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు గట్టి పోటీని ఎదుర్కోవాడమే కాకుండా ఒడిపోయినా ఆశ్చర్యలేయడానే స్థాయికిలు భావిస్తున్నారు. వేములవాడలో వేణుకాడిన సామాజిక వర్గాల నాయకుడు, కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ త్రిముఖ పోటీలో సునాయాసంగా గెలవ్వ వచ్చని అనుకొంటున్నారు. ఇక జగిత్యాలలో నామినేషన్లు పూరతటయ్యే వరకు కూడా ముఖాముఖీ పోటీ జీవన రెడ్డి-సంజయ్ కుమార్ లమధ్యే అనుకున్నారు. కానీ నామినేషన్ల ఘట్టం పూర్తయ్యేసరికి బిజేపి అభ్యర్థి బొగ శ్రావణి కూడా రంగంలోకి వచ్చి, ద్వి ముఖ పోటీని త్రి ముఖ పోటీగా మార్చింది. పద్మశాలి వర్గానికి చెందిన బొగ శ్రావణి, మొదటి సా రిగా జగిత్యాల నియోజక వర్గం నుండి పోటీ చేస్తున్న మహిళ, విద్యాధికురాలు, రాజకీయాలలోకి వచ్చిన మూడేళ్లలోనే కుట్రలకు, కుతంతలకు బలై మున్సిపల్ ఛైర్మన్ పదవికి రాజీనామా చేయడంతో ఆమెకు మహిళల్లో కొంత సానుభూతి వచ్చినట్లు చెప్పుకొంటున్నారు. బిఆర్ఎస్ పార్టీకి రాష్ట్రం అంతా ఉన్నట్లే ఈ నియోజక వర్గాలలో కూడా ప్రభుత్వ వ్యతిరేకత ఉంది. ముఖ్యంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులలో జరిగిన అవకావతవకలు, ఇసుక దందాలు, అధికారులను చీటికి మాటికి మార్చడం ప్రజలను ఆలోచించేలా చేస్తున్నాయనేది పరిశీలకుల మాట. ఈ చివరి 24 గంటల్లో అన్నిటిని తట్టుకొని, ఎన్నికల నిర్వాహణ మేలుకువలతో బిఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థులను గెలిపించుకో గలుగుతుందా అనేది ప్రశ్నగా ఉంది.

# కామారెడ్డిని దేశం గమనిస్తోంది

(మొదటిపేజీ తరువాయి)

చేయాలని కాంగ్రెస్ నిర్ణయం తీసుకుందన్న ఆయన.. గల్ఫ్ కార్మికులకు ప్రత్యేక సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తామని తెలిపారు. కార్మికులు ప్రమాదవశాత్తు చనిపోతే.. వారి కుటుంబానికి రూ.10 లక్షలు, పిల్లల చదువుకు సాయపడేలా హస్తం పార్టీ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. కామారెడ్డి పట్టణంలో నిర్వహించిన ప్రచార ర్యాలీలో రేవంత్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా బీడీ కార్మికులను ఆదుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రేవంత్ పేర్కొన్నారు. కామారెడ్డి ప్రాంతంలో భూములను కొల్లగొట్టేందుకే కేసీఆర్ ఇక్కడ పోటీ చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. ఓటుకు రూ.పది వేలు ఇచ్చి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారన్న రేవంత్.. ఆదమరచి కేసీఆర్‌కు ఓటు వేస్తే రూ.కోట్ల విలువైన భూములను కొల్లగొడతాడన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కామారెడ్డిలో పరిశ్రమల కారిడార్ ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. కామారెడ్డి ప్రజలు గొప్ప తీర్పును ఇవ్వాలని కోరారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ అగ్రనేతలు రాష్ట్రంలో విస్తృతంగా ప్రచారాల్లో పాల్గొన్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే 10 సభల్లో పాల్గొనగా.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ 23 సభల్లో, ప్రియాంక గాంధీ 26 సభల్లో పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 55 సభలకు హాజరు కాగా.. కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ 10 సభల్లో పాల్గొని ప్రసంగించారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య 3 సభల్లో, ఛత్తీస్‌గఢ్ సీఎం భూపేష్ భగేల్ 4 సభల్లో పాల్గొని ప్రచారం చేశారు.

# తెలంగాణలో కాంగ్రెస్ తుఫాన్

(మొదటిపేజీ తరువాయి)

ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు.ఈడీ, ఐటీ, సీబీఐ కేసులెందుకు పెట్టడం లేదన్నారు. మోదీ, కేసీఆర్ ఒక్కటేనని రాహుల్ పునరుద్ఘాటించారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా ఎంఐఎం పోటీ చేస్తుంది కానీ, తెలం గాణలో చేయదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి రాగానే కేసీఆర్ తిన్న అవినీతి సొమ్మును కక్కించి ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని చెప్పారు. ప్రియాంక మాట్లాడు తూ.. పదేండ్ల బీఆర్ఎస్ సర్కారులో నిరుద్యో గులకు కొలువు రాలేదన్నారు. పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వలేదని అన్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ మాట్లాడుతూ.. ప్రజలే కథానాయ కులై పోలింగ్ రోజు ముందు ఉండి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. చెల్లెలు ప్రియాంకతో కలిసి ఆయన రోడ్‌షోలో పాల్గొన్నారు. రేవంత్, మైనంపల్లిలు కూడా పాల్గొన్నారు.

# కర్ణాటక లో హామీలు నెరవేర్చని కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

**జగిత్యాల, నవంబర్ 28 (ప్రజామంటలు):** అధికారంలోకి వచ్చిన కర్ణాటక రాష్ట్రంలోనే హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఇక మనకు బాండ్ పేపర్లు రాసిచ్చి ఏమి చేస్తారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె మంగళవారం జగిత్యాల లో పర్యటించారు. జగిత్యాల పాత బస్టాండ్ లో ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడారు. జగిత్యాలలో ఏనాడూ గెలువని మన పార్టీ 60 వేల ఓట్ల మెజారిటీతో సంజయన్నను ఎమ్మెల్యే గా గెలిపించిందన్నారు. అదే మన విజయానికి నాంది అని నేడు కూడా ఆ 60 వేలకు మించి మెజారిటీ తో గెలుపొంది జైత్ర యాత్ర ఉత్సవాలు చేసుకుందామని కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. రాయికల్ ను మనమే మున్సిపల్ చేశాం. బీర్ పూర్ ను మండలం చేసుకున్నాం. ఇప్పుడు మళ్ళా గెలిస్తే అల్లిపూర్ ను కొత్తగా మండలం చేస్తాం అని హామీ ఇచ్చారు. జగిత్యాల మాస్టర్ ప్లాన్ రద్దు చేశాం, ప్రజలు, రైతులు ఎలాంటి పికరు చేయొద్దు అన్నారు. మళ్లీ మన ప్రభుత్వం రాగానే 2014 నుండి పెండింగ్ లో ఉన్న బీడీ కార్మికులకు అందరికీ పెన్షన్లు, పెన్షన్ రాని ప్రతి మహిళకు కూడా రూ.3000 కూడా మంజూరు చేస్తామన్నారు. అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని తెలిపారు. గల్ఫ్ కార్మికులకు ఎన్ ఆర్ ఐ పాలసీ, రూ.5 లక్షల భీమా, ప్రతి రేషన్ కార్డు వారికీ భీమా సౌకర్యం కల్పిస్తామని చెప్పారు. దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చినంకనే అన్నింటికీ ధరలు, నిత్యావసర వస్తువులకు కూడా ధరలు విపరీతంగా పెరిగాయని ఆరోపించారు. అయినా మన ప్రభుత్వం ద్వారా ఈ సారి గెలిచిన వెంటనే రూ. 400 లకే సిలిండర్ అందజేస్తామని తెలిపారు. జగిత్యాలలో ఇప్పటికే 4500 మందికి డబల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేశామని అన్నారు. ఇంకా ఇండ్లు లేని నిరుపేదలు ఎవరు ఉన్నా అందరికీ డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. రైతు బంధు 16 వేలకు పెంచడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, రాష్ట్ర ఆర్థిక సంఘం మాజీ అధ్యక్షులు రాజేశం గౌడ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ చంద్ర శేఖర్ గౌడ్, గట్టు సతీష్ తదితరులు పాల్గొన్నారు..

prajamantalau daily pages (29-11)f_times of varha main (13-2).qxd 11/29/2023 12:52 AM Page 4



# అంతర్గాంలో జోరుగా బీజేపీ అభ్యర్థి ఎన్నికల ప్రచారం

**సొంత ఊరును అభివృద్ధి చేయని ఎమ్మెల్యే మనకెందుకు..?**

**మహిళా అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న ఒక్కసారి అవకాశం ఇవ్వండి**

**మీ ఊరును ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతా**

**జగిత్యాల బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ భోగ శ్రావణి**







**జగిత్యాల జిల్లా ప్రతినిధి :** జగిత్యాల నియోజకవర్గం లోని అంతర్గాం గ్రామం నుండి ఎంతోమంది నాయకులు శాసన సభ్యులుగా పనిచేశారని, ప్రస్తుత ఎమ్మెల్యే సొంత గ్రామం అయుండి కూడా ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి భోగ శ్రావణి ఆరోపించారు. మంగళవారం జగిత్యాల రూరల్ మండలం అంతర్గం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని ఆమె నిర్వహించారు. గ్రామానికి వచ్చిన సందర్భంగా స్థానిక ప్రజలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. అనం తరం ఆమె మాట్లాడుతూ.... అంతర్గాం గ్రామానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేసిన నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నప్పటినుండి ఎంతో మంది నాయకులు ఈ గ్రామం నుండి శాసనసభలో అడుగుపెట్టారని అన్నారు. కానీ ఈ గ్రామాన్ని ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ప్రస్తుత ఎమ్మెల్యే సైతం ఈ ఊరి మనిషేనని, కానీ ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ఇప్పటికీ గ్రామంలో విద్యుత్ దీపాలు సక్రమంగా లేవని, ఇంటింటికి నల్ల నీరు రావడంలేదని, రోడ్లు కూడా సరిగా నిర్మాణం చేయలేదని విమర్శించారు. గ్రామంలో 200కు పైగా దళితులు ఉంటే కేవలం వారికి నచ్చిన వారికి మాత్రమే అందులో కూడా ఇద్దరు, ముగ్గురికి మాత్రమే దళిత బంధు ఇప్పించుకొని మిగతా వారి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఒకానొకప్పుడు అప్పటి ఎంపీ, ప్రస్తుత ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఈ గ్రామాన్ని దత్తత తీసుకున్నారని గుర్తు చేశారు. కేవలం మాటల్లో మాత్రమే దత్తత తీసుకొని చేతల్లో ఎలాంటి అభివృద్ధి చేయలేదని విమర్శించారు. ఇక్కడ సొంత గ్రామాన్ని పట్టించుకోని ఎమ్మెల్యే జగిత్యాల నియోజకవర్గం లో ఉన్న రెండు మునిసిపాలిటీలు, 99 గ్రామాలను ఏ విధంగా అభివృద్ధి చేస్తారో ఇక ప్రజలే గమనించాలని కోరారు. ఎక్కడైనా గాని తమ సొంత గ్రామాన్ని అభివృద్ధి చేసి ఇతర ప్రాంతాలను అభివృద్ధి చేస్తారని, ఇక్కడ మాత్రం ఎమ్మెల్యే సొంత గ్రామాన్ని సైతం పట్టించు కోలేదన్నారు. అసలు ఇప్పటివరకు గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు సైతం చేయలేని స్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంతోమంది పేదల ఇళ్లు సరిగా లేక నానా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటి ప్రజల ఇబ్బందులను పట్టించుకోని ఈ ఎమ్మెల్యే మనకెందుకని అన్నారు. గతంలో ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేతో తాను కొట్లాడానని, తను చెప్పిన తర్వాత ఈ గ్రామానికి నామమాత్రంగా అక్కడక్కడ సున్నాలు వేసి చేతులు దులుపుకున్నారని అన్నారు. కనీసం సొంత గ్రామంనైన అభివృద్ధి చేసుకొని తమ పరువు నిలబెట్టుకోవాలని స్థానిక ఎమ్మెల్యేకు తాను సూచించినట్లు గుర్తు చేశారు. ఐదు సంవత్సరాలు అనధికార ఎమ్మెల్యేగా, మరో ఐదు సంవత్సరాలు అధికార ఎమ్మెల్యేగా పదేళ్లు పనిచేసినప్పటికీ ఇక్కడ అభివృద్ధి మాత్రం శూన్యమన్నారు. అదే విధంగా దళిత బంధు, బీసీ బందు పేరు చెప్పి ఈ గ్రామ ప్రజలను నిండా మోసం చేస్తున్నారని అన్నారు. కేవలం వారికి అనుకూలంగా ఉన్న కొంతమందికి మాత్రమే ఆ పథకాలను ఇప్పించుకుంటున్నారని విమర్శించారు. గ్రామంలో ఒకరిద్దరికి మినహాయించి ప్రభుత్వ పథకాలు ఎవరికి ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఇంటి స్థలం ఉన్న వారికి ఇల్లు కట్టిస్తామని చెప్పి మోసం చేశారని గుర్తు చేశారు. సొంత గ్రామాన్ని పట్టించుకోని ఎమ్మెల్యే మిగతా గ్రామాలను ఎలా అభివృద్ధి చేస్తారని, ప్రజలు ఒకసారి ఆలోచించాలని అన్నారు. గతంలో కల్వకుంట్ల కవిత ఎంపీగా పోటీ చేసే సమయంలో ఈ గ్రామం నుండి ఒక మహిళ సైతం ఆమెకు వ్యతిరేకంగా నామినేషన్ దాఖలు చేసిందని గుర్తు చేశారు. ఇంత వ్యతిరేకత ఉన్న బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. తాను ఇక్కడికి వస్తున్న విషయం తెలుసుకొని ఇక్కడి ఎమ్మెల్యే అనుచరులు బెదిరింపులకు సైతం పాల్పడుతున్నారని అన్నారు. అలాంటి బెదిరింపులకు తాము ఎన్నడూ భయపడేది లేదని స్పష్టం చేశారు. కాగా ఓటు వేసిన తర్వాత ప్రతిసారి ప్రజలే మోసపోతున్నారని, ఈ విషయం గుర్తుంచుకొని ప్రస్తుత ఎన్నికల్లో ఎమ్మెల్యేకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. జగిత్యాల నియోజకవర్గంలో ఎక్కువ శాతం మహిళ ఓట్లే ఉన్నాయని, ఎన్నికల్లో ఇప్పటి వరకు కనీసం ఒక మహిళ సైతం ఇక్కడి నుండి పోటీ చేయలేదని, అందుకే తాను బీజేపీ మహిళా అభ్యర్థిగా ప్రస్తుతం బరిలో ఉన్నానని అన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి ఒక్కసారి అవకాశం ఇయ్యాలని, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని తెలిపారు. రాష్ట్రంలోనే ఈ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ పడాల తిరుపతి, రైతు సమితి నాయకులు పన్నాల తిరుపతి రెడ్డి, మండల అధ్యక్షులు నలువాల తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈట్నేని రమేష్, భుత్ అధ్యక్షులు ముమ్మాడి శ్రీను, పరమేశ్వర్, శక్తి కేంద్రం ఇంచార్జ్ పల్లపు అంజి, బీజేపీ సీనియర్ నాయకులు సిపెల్లి రవీందర్, లింగంపేట శ్రీనివాస్,అంకరి సుధాకర్, వెంకట్ రాజం, సత్యం, గణేష్, కార్యకర్తలు, యువకులు, పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

## వెల్గటూర్‌లో కేంద్ర పోలీస్ బలగాల కవాతు



**వెల్గటూర్ నవంబర్ 28 (ప్రజామంటలు):** వెల్గటూర్ లో స్థానిక ఎస్సై శ్వేత ఆధ్వర్యంలో కేంద్ర పోలీస్ బలగాలు కవాతు నిర్వహించాయి. ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి, ఎటువంటి అల్లర్లు జరగకుండా,కేంద్ర పోలీసు బలగాలు నిరంతరం పహారా కాస్తా యని ఎస్సై శ్వేత తెలిపారు. సిఐ రమణ మూర్తి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర బలగాల కమాండెంట్లను స్థానిక బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించారు.

## తనను అవమాన పరిచిన కెటిఆర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

**కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మన్ కుమార్**



**వెల్గటూర్ నవంబర్ 28 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా ధర్మపురి ఎస్ సి నియోజకవర్గం వెల్గటూర్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ఎన్నికల ప్రచారంలో సోమవారం పాల్గొని మాట్లాడిన బిఆర్ఎస్ వర్కింగ్ కమిటి చైర్మన్ మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కెటి రామారావు దళితుడినైన నాపై వాడు, వీడు అంటు అనుచిత వాఖ్యలు చేయడమే కాకుండా ఓడిపోయి, ఓడిపోయి ప్రస్తుతం ఓట్లకోసం వస్తూ ఈసారి గెలిపించకపోతే చచ్చిపోతా అంటూ ఏడుస్తున్నాడని, వాడు చచ్చిపోతే నష్టమేమి లేదు కాని ఆయనకు ఓట్లేస్తే మీరు చచ్చిపోతారని ప్రజలముందు అవమాన పరిచాడని, కారు గుర్తుకు ఓట్లేయకుంటే కల్లుపోతాయని ప్రజలతో పాటు తన మనోభావాలను దెబ్బతీశారని, దళితుడినైన నన్ను పరుషపదజాలంతో అవమాన పరిచిన కెటిఆర్ పై ఎస్సి, ఎస్టి యాక్టు క్రింద కేసు నమోదుచేసి చట్టరీత్యా చర్యలు తీసుకొవాలని అడ్లూరి లక్ష్మన్ కుమార్ వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో మంగళవారం పిర్యాదు చేశారు. అనంతరం ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమ సమయంలో, దళితులు, బిసి లు ముందుండి పోరాడక పోతే కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యేవాడా అంటూ ప్రశ్నించారు. దళిత ముఖ్యమంత్రిని చేస్తానని మోసం చేసిన ఘనత మీదన్నారు. తాను గత ఎన్నికల్లో గెలిచినా మీ అధికారంతో ఓడించారని, కెటిఆర్ వాఖ్యలు నన్నొక్కడినే కాదు రాష్ట్ర దళితులందరిని అవమానపరిచినట్లున్నాయని, కెటిఆర్ తనకు, దళితులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని, ఆయనపై చట్టరిత్యా చర్యలు తీసుకొవాలని లేకుంటే భవిష్యత్ కార్యచరణ చేపడతామని అడ్లూరి పేర్కొన్నారు.

## జీవన్ రెడ్డిని గెలిపించాలని పల్లె ప్రజలను అభ్యర్తించిన టిపిసిసి ఎన్నారై కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా





**రాయికల్ నవంబర్ 28 (ప్రజామంటలు):** రాయికల్ మండల తాట్లవాయి గ్రామంలో టిపిసిసి ఎన్నారై కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా కు గల్ఫ్ గోస వివరిస్తున్న గల్ఫ్ బాధితులు. గల్ఫ్ బాధితులను ఆడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసిందని, గ్రామాలకు బైక్ యాత్ర చేస్తూ వెళ్లి వివరిస్తూ ఎన్నారై పాలసీ కి సంభంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. గత 45 రోజులుగా కాంగ్రెస్ పార్టీ పార్టీ ప్రచారం చేస్తూ, వాళ్ళ బాధలు విని 'గల్ఫ్ గోస పడవద్దు అంటే కాంగ్రెస్ పార్టీ గెలవాలి' అని కాంగ్రెస్ పార్టీని బలపరిచి భారీ మెజార్టీతో జీవన్ రెడ్డిని గెలిపించాలని పల్లె ప్రజలను డా. షేక్ చాంద్ పాషా అభ్యర్తించారు.

## రైతుబంధును అక్రమంగా ఆపింది కాంగ్రెసోల్లే

**ఎర్రోజు వినయ్ కుమార్**



**భీమదేవరపల్లి నవంబర్ 28 (ప్రజామంటలు):** రైతుబంధును ఆపిన కాంగ్రెస్ ను ఓటుతో ఓడించాలని, హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ఆ పార్టీ యువ నాయకుడు ఎర్రోజు వినయ్ కుమార్ ఓటర్లను కోరారు. రైతుబంధును కావాలనే కుట్రతో ఆపించిన ఘనులు కాంగ్రెస్ వారని మండిపడ్డారు. రైతు వ్యతిరేక కాంగ్రెస్ కు రైతులు, ప్రజలు ఓటుతోనే బుద్ధి చెప్తారని అన్నారు. రైతుబంధు పార్టీల స్వప్రయోజనం కాదని, అందరూ రైతులకు ఉపయోగపడే మంచి కార్యక్రమమని అన్నారు. రైతులకు మేలు చేయాలనే ఉద్దేశంతో యాసంగి నిధులకు కెసిఆర్ ప్రయత్నిస్తే కాంగ్రెస్ వారు అడ్డుపడ్డారని అన్నారు. సతీష్ కుమార్ తోనే నియోజకవర్గ అభివృద్ధి ప్రగతి పథంలో నడుస్తుందని అన్నారు. సౌమ్యుడు అన్ని వర్గాలకు న్యాయం చేయగల సమర్థుడు అని అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి పనులు చేసి ప్రజలలో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించాడని అన్నారు. ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే మంత్రిగా చూడవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు.

## లక్ష్మి వేంకటేశ్వర స్వామి దేవాలయమునకు రూ. 55,232 విరాళం



**కొడిమ్యాల నవంబర్ 29 (ప్రజామంటలు):** కొడిమ్యాల మండల కేంద్రములోని పునర్మిర్మాణం జరుగుచున్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయమునకు కొడిమ్యాల గ్రామానికి కు చెందిన సామ తిరుపతి రెడ్డి - విజయ (కావేరి పర్టిలైజర్) వారు రాజ పోషకులుగా 55,232 రూపాయలు విరాళంగా అందజేశారు. విరాళం అందచేసిన దాతలకు ఆలయ అర్చకులు నాగరాజు రమేష్ స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేసి మంగళశాసనములు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దాతలు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, భక్తులు, పాల్గొన్నారు. ఇట్టి విరాళం అందచేసిన దాతలకు కుటుంభానికి గ్రామస్తుల తరుపున భక్తుల తరుపున నిర్మాణ కమిటీ తరుపున ప్రత్యేక దన్యవాదములు తెలియజేసినారు.

## ఆలోచించి ఓటు వేయండి



**హుస్నాబాద్ నవంబర్ 28 (ప్రజామంటలు):** రాబోయే ఐదేళ్లు మనల్ని సుభిక్షంగా పరిపాలించి మన బాగోగులు చూసే నాయకునికే ఓటు వేయాలని మానవ హక్కుల వేదిక ఉమ్మడి కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు ముక్కెర సంపత్ కుమార్ పిలుపునిచ్చారు. మానవ హక్కుల వేదిక రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఓటు విలువను తెలియజేసే కరపత్రాలను హుస్నాబాద్ ప్రాంతంలో సంపత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాజ్యాంగం ప్రతి వయోజనునికి ఓటు అనే వజ్రాయుధాన్ని ఇచ్చిందని, దానిని సద్వినియోగం చేసుకుని సరైన నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు. డబ్బులకు, మద్యానికి ప్రలోభ పడి అత్యంత విలువైన ఓటును దుర్వినియోగం చేయరాదని తెలిపారు. జెండాలను, పార్టీలను చూసి మోసపోకుండా అభ్యర్థి మనకు నిస్వార్థంగా సేవ చేస్తాడా లేదా అని ఆలోచించి ఓటు వేయాలని సూచించారు. ఏదో ఒక రాయిలే అని అనాలోచితంగా ఓటు వేస్తే 5 ఏళ్లు మరిన్ని కష్టాలు అనుభవించవలసి వస్తుందని సంపత్ తెలిపారు.

## కూన శ్రీశైలంకు మద్దతుగా బీజేపీ కార్యకర్తల బైక్ ర్యాలీ



**సికింద్రాబాద్ నవంబర్ 28 (ప్రజామంటలు):** కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్తి కూన శ్రీశైలం గౌడ్ కు మద్దతుగా ప్రచారానికి చివరిరోజు మంగళవారం స్థానిక బీజేపీ శ్రేణులు, ముదిరాజ్ నాయకులతో కలసి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా బండారి లే ఔట్ భారతీయ జనతా పార్టీ నాయకులు పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ మాట్లాడు తూ.... ప్రపంచంలోనే భారత దేశానికి విశిష్టమైన గుర్తింపును తెచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కుత్బుల్లాపూర్ సీటును గెలిచి గిఫ్ట్ గా ఇవ్వాలని కోరారు. ఈనెల 30 న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, కమలం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు కొరివి నాగరాజు, సాయి ప్రసాద్ ముదిరాజ్, పాల్గొన్నారు.

## తొమ్మిదిన్నర ఏళ్లలో జరిగిన అభివృద్ధిని చూడండి మరోసారి ఆశీర్వదించండి




**హుస్నాబాద్ నవంబర్ 28 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో మల్లె చెట్టు చౌరస్తా నుండి మార్కెట్ యార్డు వరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో జరిగిన అభివృద్ధిని 2023 బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరిస్తూ, బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటెయ్యాలని హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి తనను గెలిపించాలని సతీష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ శాసనసభ ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల వలె పనిచేసారని క్షేత్రస్థాయిలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటివరకు చేసిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ, 2023 బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను విస్తృతంగా ప్రచారం చేసి, ప్రజలందరికీ అవగాహన కల్పించారని అలాగే తనకు గ్రామ,గ్రామాన ప్రచారంలో ఘన స్వాగతం పలికారని ఈ స్పూర్తి ఈనెల 30 వరకు ఇలాగే కొనసాగించాలి. హుస్నాబాద్ గడ్డపై గులాబీ జెండా ఎగర వెయ్యాలని నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, క్రియాశీలక సభ్యులకు, యువతకు,బూత్ కమిటీ సభ్యులకు, పార్టీ అభిమానులకు, శ్రేయోభిలాషులకు, ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

## సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసానికి మద్దతుగా హమాలీబస్తీలో ఇంటింటికి ప్రచారం

**సనత్ నగర్ నవంబర్ 28 (ప్రజామంటలు):** సనత్ నగర్ నియోజకవర్గ బీ.ఆర్.ఎస్. అభ్యర్థి, రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ కు మద్దతుగా మంగళవారం పద్మారావునగర్ లోని హమాలీబస్తీలో స్థానిక బీ.ఆర్.ఎస్ శ్రేణులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బస్తీలోని ఇంటింటికి వెళ్ళిన కార్యకర్తలు ఈసందర్బంగా ఇండ్లల్లోని మహిళలకు బొట్టు పెట్టి, కారు గుర్తుకే ఓటు వేసి, మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ ను మరోసారి గెలిపించాలని అభ్యర్తించారు. ఈనెల 30 న జరిగే పోలింగ్ లో ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ప్రచార పాదయాత్రలో స్థానిక నాయకులు దుర్గా, కౌసల్య, కుషాల్, అరుణ పాల్గొన్నారు.



prajamantalau daily pages (29-11)f_times of varha main (13-2).qxd 11/29/2023 12:52 AM Page 5



# బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ నియంత పోకడలు

**ఎంపీ నిధుల నుండి సహాయం అడిగితే మొండి చెయ్యి చూపారు**

**అవి నచ్చకనే రాజీనామా చేశాము**

**బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షులు దాసరి రాజ శేఖర్**



**కోరుట్ల నవంబర్ 28 (ప్రజామంటలు):** బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షులు దాసరి రాజ శేఖర్, కౌన్సిలర్ సునీత తమ బీజేపీ సభ్యత్వానికి రాజీనామా చేసి ఎమ్మెల్సీ కవిత సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... బీజేపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ పార్టీలో ఒక నియంత పోకడలు చూపిస్తూ పార్టీలో ఉన్నత పదవిలో ఉన్న వారిని అగౌరవంగా మాట్లాడుతున్నాడని అన్నారు. బీజేపీ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరామని ఎంపీ అరవింద్ కు ఎన్నోసార్లు మా వార్డ్ లో వర్షం పడితే నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎంపీ నిధుల నుండి ఏదైనా సహాయం అడిగితే మొండి చెయ్యి చూపారని కోరుట్ల నియోజకవర్గం లో దొరల పాలన నడుస్తుందని ఆ పాలన అంతం చేయాలని ఇక్కడికి వచ్చానని కల్ల బొల్లి మాటలు చేప్ప బీజేపీ కార్యకర్తలను మోసం చేస్తున్నాడని బీజేపీ కార్యకర్తలు ఇది గమనించి పార్టీ నుండి బయటకు రావాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం లో వార్డ్ లలో కార్నర్ మీటింగులు పెడితే ఇక్కడ ఉన్న బీజేపీ పట్టణ అధ్యక్షుడిని అయినా నాకు గౌరవం లేదని కనీసం బూత్ స్థాయిలో ఉన్న కార్యకర్తలు ఎవరోకూడా అరవింద్ కు తెలియదని ఏద్దేవా చేశారు. తెలంగాణ లో బీజేపీ పార్టీ బలపడటానికి కారణం అయిన బండి సంజయ్ ఫోటో పార్టీ కార్యాలయం నుండి తీసి వేసే వరకు కార్యాలయంకు రానని ఈ నియంత పోకడలు ఉన్న అరవింద్ గురించి ఆలోచించాలని సంజయ్ అభిమానులను కోరారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలు దొరలకు బానిసలు కారని దొరలే ప్రజలకు బానిసలని అన్నారు. ఇప్పటికైనా నియోజకవర్గం ప్రజలు నియంత బీజేపీ అభ్యర్థి అరవిందను ఓడించాలని. ప్రజా సేవలో అహర్నిశలు పాటుపడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ ని భారీ మెజార్టీ తో గెలిపించి ఎక్కడినుండో వచ్చిన అరవింద్ కు ఓటు తో బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాసరి సునీత, గడ్డ మీద పవన్, నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ ఎస్ పాలనలో వెనుక బడ్డ హుస్నాబాద్ నియోజకవర్గం

**హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్**



**హుస్నాబాద్ నవంబర్ 29 (ప్రజామంటలు):** బీఆర్ఎస్ పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గం వెనుకబడిందని హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా పొన్నం ప్రభాకర్ మంగళ వారం మధ్యాహ్నం హుస్నాబాద్ టౌన్ లోని పలు డివిజన్ లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్ల హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి నోచుకోకుండా పోయిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో తప్ప, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన అభివృద్ధి శూన్యం అని అన్నారు. యావత్ తెలంగాణ ప్రజలు ప్రభుత్వం మార్పు కోరుకుంటున్నారన్నారు. పేదవాని కి గూడు కల్పించలేని పరిస్థితి లో ప్రభుత్వం ఉందని అన్నారు. మాయ మాటలు చెప్పి ప్రజల్ని మభ్య పెట్టే బీఆర్ఎస్ పార్టీ నీ ఓడించాలని అన్నారు. నిరుద్యోగుల జీవితాలతో కేసీఆర్ ప్రభుత్వం చెలగాటం ఆడిందని అన్నారు. ఒక్క కేసీఆర్ ఉద్యోగము పోతే నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయి అని అన్నారు. చేతి గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడ్తాన్నని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే నేరీవర్చబోయే ఆరు గ్యారెంటీ పథకాలను పొన్నం ప్రజలకు వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతినెల రూ. 2500 ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడుతుందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా పథకం, గృహ జ్యోతి, యువ వికాసం పథకాల గూర్చి వివరించారు. పేద వాళ్లకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోవడానికి రూ.5 లక్షల సాయం చేస్తుందని తెలిపారు. వృద్ధులకు రూ. 4 వేల చేయూత ఫించన్ ఇవ్వడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు లింగ మూర్తి, సీపీఐ జిల్లా పార్టీ కార్యదర్శి మంద పవన్, సామాజిక సేవకురాలు మంజులక్క, సింగిల్ విండో చైర్మన్ బోలిషెట్టీ శివయ్య, డిసిసి ప్రధాన కార్యదర్శి చిత్తారి రవి, వార్డు కౌన్సిలర్ లు వల్లపు రాజు, పున్న లావణ్య – సది, చిత్తారి పద్మ, భూక్య సరోజన, మ్యాదర బోయిన శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్ గుర్రాల లింగా రెడ్డి, నాయకులు బూర్గు కిష్ట స్వామి, ఎండి హసన్, వెన్న రాజు, అక్కు శ్రీనివాస్, భిక్యా నాయక్, మైదం శెట్టి వీరన్న, టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగర్, బ్లాండినా, గడిపే రమ, పచ్చిమట్ల రాధ, కమలమ్మ, కేశవెన రమేష్, హరీష్, మ్యాదర బోయిన శ్రీకాంత్, నగేష్, పున్న రంజిత్, అజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

# ప్రజా క్షేత్రంలో ఉన్నాం వారిని గౌరవించండి

**కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్**



**కోరుట్ల నవంబర్ 28 (ప్రజామంటలు):** ప్రజా క్షేత్రంలో ఉన్నాం ప్రజల ఆత్మ గౌరవాన్ని కాపాడాల్సిన భాద్యత రాజకీయ నాయకుల మీద ఉందని కోరుట్ల లో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశం లో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గం ఎంతో ప్రశాంతంగా ఉందని ఆ ప్రశాంతత చెడగొట్టి కుల, మత రాజకీయాలు చేసే వారికి ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు నియోజకవర్గం ను ఎంతో అభివృద్ధి చేశారని ఎప్పుడు కూడ ఒకరి గురించి చెడుగా మాట్లాడటం చేయలేదని ఇన్నేల్ల ఆయన రాజకీయ జీవితం లో ఎవర్ని కూడా నొప్పించ లేదని కొందరు ఆయన మాట్లాడిన మాటలను వక్రీకరించి అనవసర రాద్ధాంతం చేస్తున్నారని అన్నారు. నేను రాజకీయాలలోకి వచ్చిందే యువత అన్నివిధాల ఎదగాలని యువత కు ఉపాధి లభించే విధంగా అనేక కార్యక్రమాలు చెపడుతామని అందుకే ఐటీ హుబను ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. బీడీ, గల్ఫ్ కార్మికులకు కోసం ప్రత్యేక కార్యాచరణ చేపడుతామని ప్రజా స్వామ్యం లో ముఖ్యంగా రాజకీయ నాయకులు భాష సరిగా ఉపయోగించాలని కెసిఆర్ లాంటి పెద్దలను ఏక వచనంతో పిలవడం సరి కాదని మాటలు అందరికి వస్తాయని కానీ మా తల్లి దండ్రులు నేర్పిన సంస్కారం మాకు అడ్డు వస్తుందని అన్నారు. కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కారు గుర్తుకు ఓటు వేసి "మీ బిడ్డను మీ ఊరి వాన్ని, నన్ను ఆశీర్వదించి గెలిపించాలని" కోరారు.

# చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు

**ఎస్ ఐ నరేష్**




**గొల్లపల్లి నవంబర్ 28 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల ప్రజలకు రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో తేదీ 28 సాయంత్రం 5:30 గంటల తర్వాత ఏ వ్యక్తి కూడా ఎటువంటి పార్టీకి సంబంధించిన ప్రచారం కాని కార్యకలాపాలకు కానీ పాల్పడవద్దు అని ఒకవేళ పాల్పడినట్లయితే చట్టప్రకారంగా తీసుకునే చర్యలకు బాధ్యులని అంతేకాకుండా మద్యం సరఫరా కానీ మద్యం అమ్మకాలు కానీ జరపవద్దని, ప్రజలు గుంపులు గుంపులుగా తిరగవద్దు అని ఎటువంటి పార్టీకి సంబంధించిన సమావేశాలు జరుపవద్దని, గొల్లపల్లి మండల ప్రజలు తప్ప బయటి వారు ఎవరైనా ఉంటే తమ తమ ప్రాంతాలకు వెళ్లిపోవాలని, మండలంలోని పోలింగ్ బూతుల దగ్గర ఎటువంటి అనవసర చర్యలకు పాల్పడవద్దని సూచిస్తున్నాము. ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనపడినట్లయితేనే వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నాము. ఎన్నికలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఒకవేళ ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలకు తీసుకుంటామని ఎస్ఐ నరేష్ తెలిపారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా పోలీస్ శాఖ పటిష్టమైన చర్యలు

**స్వేచ్ఛాయుతంగా ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునే విధంగా**

**ఎన్నికలకు భద్రత ఏర్పాట్లు పూర్తి**

**జగిత్యాల జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలు : జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**



**జగిత్యాల నవంబర్ 28 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు-2023 సందర్భంగా నవంబర్ 30న ఎన్నికలు ఉన్నందున పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంతమైన వాతావరణంలో సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు తేదీ నవంబర్ 28వ తేదీ(మంగళవారం) సాయంత్రం 5 గంటల తరువాత నుంచి, డిసెంబర్ 1వ తేదీ (శుక్రవారం) ఉదయం 7:00 గంటల వరకు జిల్లా లో 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎస్పీ తెలిపారు. శాంతి యుత వాతవారణంలో ఎన్నికలు నిర్వహించడానికి జిల్లా, కేంద్ర పోలీస్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రత్యేక పెట్రోలింగ్ పార్టీలు,రూట్ మొబైల్స్, క్విక్ రియాక్షన్ టీమ్స్ (క్యూఆర్ టి), స్ట్రయికింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రయికింగ్ టీమ్స్ ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రవర్తన నియమావళిని పటిష్టంగా అమలు చేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఎన్నికల భద్రతా దృష్ట్యా ఎన్నికలు సజావుగా సాగటానికి నిబంధనలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయనైనది. జిల్లా పరిధిలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువమంది గుంపులు గుంపులుగా తిరగొద్దని తెలిపారు. రాజకీయ పార్టీలకు చెందిన జెండాలు, గుర్తులు, ప్లకార్డులు ధరించొద్దని, ప్రదర్శించొద్దని తెలిపారు. మైకులు, లౌడ్ స్పీకర్లు వాడరాదని, రాజకీయ పార్టీలకు సంబందించిన పాటలు, ఉపన్యాసాలు ఇవ్వకూడదని పేర్కొన్నారు. విజయోత్సవ ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించవద్దన్నారు. ధర్నాలు, రాస్తారోకోలు, ఊరేగింపులు, టపాకాయలు కాల్చడం లాంటి కార్యక్రమాలను నేరంగా పరిగణించడంతో పాటు సదరు వ్యక్తులపై, మరియు ఎన్నికల సంఘం యొక్క నియమ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తేది: 28-11-2023 సాయంత్రం 5:00 గంటల నుండి తేది: 04-12-2023 ఉదయం 6 గంటల వరకు ప్రతీ ఒక్కరు తూచ తప్పకుండా ఎన్నికల నిబంధనలు పాటించగలరు. జిల్లా ప్రజలు పోలీసులకు సహకరిస్తూ ఎన్నికల కమిషన్ ఆదేశించిన ఎన్నికలు నియమావళి పాటిస్తూ స్వేచ్ఛాయుత వాతావరణం లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్పి కోరారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.



**మెడికల్ సెలవులో నుండి తిరిగి వచ్చిన జిల్లా ఆర్మడ్ రిజర్వ్ (ఏ ఆర్) అదనపు ఎస్పీ ఆర్. జనార్ధన్ రెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.**

# బిఆర్ఎస్ ను గెలిపించుకుంటాం

**మా గ్రామ అభివృద్ధిని సాధించుకుంటాం**

**కారు స్పీడును పెంచిన ఎలబోతారం గ్రామస్తులు,**

**వేముగంటి భాస్కరరావు**



**సైదాపూర్ నవంబర్ 28 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల్ ఎలబోతారం గ్రామంలో ఈరోజు ఉదయం బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యడ రాజేందర్, ఆధ్వర్యంలో జరిగిన ఇంట్టింటి ప్రచారంలో భాగంగా హుస్నాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితల సతీష్ కుమార్ కు మేనమామ వేముగంటి భాస్కరరావు మరియు సైదాపూర్ బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఓరుగంటి దేవేంద్ర మాట్లాడుతూ... మన ఊరు అభివృద్ధిలో ముందుకు సాగాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేయాలని. ప్రతి ఇంటికి అభివృద్ధి పలాలు అందాయని ఇంకా అందుతాయని అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తాడని ఆయన అన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి సతీష్ కుమార్, మన ఊరు ఆడబిడ్డ కుమారుడు అని మన ఇంటి బిడ్డగా భావించి, బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల శిరీష ముకుందా రెడ్డి, మాజీ సర్పంచ్ మారుబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, నమిడ్ల రవీందర్, నమిండ్ల రాజు, మిడిదొడ్డి సుధాకర్, నమిండ్ల బాబు, ములుగు కుమార్, ములుగు రాములు. బావు రాజయ్య, నూనె సంతోష్, ములుగు హరీష్, నమిడ్ల సంపత్, పొడేటి ఎల్లయ్య, బిఆర్ఎస్ పార్టీ, కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# కోతుల నడుమ గ్రామంలో ఇంటింటి ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులు



**ఎల్కతుర్తి నవంబర్ 28 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండలం లోని కోతుల నడుమ గ్రామంలో ప్రతి ఇంటి ఇంటికి గడప గడపకు వెళ్లి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు. 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు కావాలంటే కాంగ్రెస్ ప్రభుత్వమే రావాలని కోరుతూ ప్రజలకు విన్నవించారు. ఇందులో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్, కాంగ్రెస్ యూత్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీకి బీసీల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి లేదు

**జడ్పీటిసి సభ్యులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్**



**చిగురుమామిడి నవంబర్ 28 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం బీసీల సంక్షేమానికి తిలోదకాలిచ్చిందని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు, జెడ్పీటీసీ సభ్యులు గీకురు రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ.... బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను రాజకీయంగా, సామాజికంగా, ఆర్థికంగా అణిచి వేస్తుందన్నారు. తెలంగాణ ఉద్యమంలో, రాష్ట్ర ఏర్పాటులో, బిసి కులాలు అద్భుతమైన పాత్ర పోషించారన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి కోసం దళిత బంధు, బిసి బంధు, కొత్త పెన్షన్లు, రేషన్ కార్డుల పంపిణీ, డబుల్ బెడ్ రూం లాంటి పథకాలు అమలుకు నోచుకుంటలేవన్నారు. బి అర్ ఎస్ మేనిఫెస్టోలో బీసీ సంక్షేమం కోసం వెనుకబడిన తరగతుల అభివృద్ధి పాలసీలను పేర్కొనలేక పోవడం శోచనీయం. బీసీలను కేవలం ఓటు బ్యాంకు గానే ఉపయోగించు కుంటున్నాయన్నారు. కరెన్సీ నోట్లతో నోట్లను కొని మళ్ళీ అధికారంలోకి రావాలన్న కేసీఆర్ ఎత్తుగడలను చైతన్యవంతులైన బీసీ సామాజిక వర్గాలు తిప్పికొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారములోకి రాగానే బిసి గణన చేపడుతుందని, యావత్తు బిసిలు ఆత్మ గౌరవం కోసం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర ప్రచార కార్యదర్శి దాసరి ప్రవీణ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, గట్టు ప్రశాంత్, గూడెం లక్ష్మి, పెసరి శ్రీనివాస్, కోనేటి రాములు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కానిస్టేబుల్ సస్పెన్షన్

**ధర్మపురి నవంబర్ 28 (ప్రజామంటలు):** ధర్మపురి పోలీస్ స్టేషన్ నందు పనిచేస్తున్న కానిస్టేబుల్ నెంబర్ 2038, బి. శేఖర్ నాయక్ తన నివాసం ఉంటున్న ఇంటి దగ్గర ఉన్న మహిళ ఇంటికి అర్ధరాత్రి వెళ్లి అసభ్యంగా ప్రవర్తించి భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది. బాధితురాలు ఫిర్యాదు మేరకు ధర్మపురి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగింది. విచారణ జరిపి సస్పెండ్ చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ మేరకు సస్పెన్షన్ ఉత్తర్వులు జారీ చేశారు. మహిళల రక్షణకు మొదటి ప్రాధాన్యతను ఇచ్చే పోలీస్ శాఖ మహిళలపై జరిగే ఆగైత్యాలను, హింస చర్యలను సహించేది లేదని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 8712670783, డయల్ 100 కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని అన్నారు. ఏ స్థాయిలో ఉన్న వారు అయిన సరే మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

prajamantalau daily pages (29-11)f_times of varha main (13-2).qxd 11/29/2023 12:52 AM Page 6



# ఘనంగా మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి



**సికింద్రాబాద్ నవంబర్ 28 (ప్రజామంటలు):** మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి ని మంగళవారం సిటీలో పలు చోట్ల ఘనంగా నిర్వహించారు. నిజాంపేట లోని బండారి లేఔట్ లో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్ ముదిరాజ్ జ్యోతి రావు పూలే విగ్రహానికి పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే అడుగు జాడల్లో నేటి యువత నడవాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా భారత ఓబీసీ సమైఖ్య నాయకులు పాల్గొన్నారు.

# మడిపల్లి గ్రామంలో దూసుకెళుతున్న 'హస్తం'

## ప్రత్యర్థుల గుండెల్లో దడ పుట్టిస్తున్న ప్రచారం



**జమ్మికుంట నవంబర్ 29 (ప్రజామంటలు):** ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ హస్తం హవా గ్రామాల్లో కొనసాగుతున్నాయి. మంగళవారం జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో 600 మందితో గడపగడపకు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు తీసుకెళ్తూ హస్తం మీ నేస్తం అంటూ ప్రజలంతా హస్తం వైపు మొగ్గేల ప్రచారం నిర్వహించారు. గతంలో చేసిన ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని మన అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబును గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి, జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ బీసీ అధ్యక్షుడు ఎగ్గేటి సదానందం, మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమల్ల అశోక్, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య, నాయకులు చిన్నవేణి రమేష్, కుమారస్వామి, అప్పల రవి, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి ఓటు వేయండి

# బడుగు బలహీన వర్గాల జీవితాలను మారుస్తా

## హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి



**సైదాపూర్ నవంబర్ 28 (ప్రజామంటలు):** బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి హుస్నాబాద్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి హుస్నాబాద్ గడ్డపై బీజేపీ జెండా ఎగరవేస్తే బడుగు బలహీన వర్గాల జీవితాలను మారుస్తానని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఈరోజు జరిగిన గ్రామ ప్రచారంలో పేర్కొన్నారు. సైదాపూర్ మండలం పలు గ్రామాలలో రాముల పల్లె, గుజ్జుల పల్లె, గుడిశాల, గ్రామాలలో పర్యటించిన బిజెపి అభ్యర్థి బొమ్మ శ్రీరామ చక్రవర్తి బిజెపిని గెలిపిస్తే రానున్న రోజుల్లో హుస్నాబాద్ నియోజకవర్గ గ్రామాలన్నీ, ఆదర్శనీయ గ్రామాలుగా మారుస్తానని, హుస్నాబాద్ నియోజకవర్గం లో ఇంజనీరింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ, నెలకొల్పి విద్యార్థులకు విలువైన విద్యను ఉచితంగా సమ కూర్చుతానని , గ్రామాలలో పాఠశాలను పూర్వ వైభవం తెచ్చి విద్యార్థులను, ప్రైవేటు ఫారం చేస్తున్నా కొంతమంది నాయకులకు నా గెలుపుతో బుద్ధి చెబుతానని, ప్రభుత్వ ఆసుపత్రులు విధులలో లేని వైద్యులు, ఆస్పత్రిలో సరైనటువంటి పరికరాలు అన్నింటిని పునర్నిర్మిస్తానని, వీలైతే ప్రత్యేకంగా మన నియోజకవర్గం కోసం నరేంద్ర మోడీ తో చర్చించి, ఈ నియోజకవర్గానికి ఒక ప్రత్యేకతను చేకూర్చేలా చేయాలనేదే నా దిశ నిర్దేశమని దీనికి మీ ఓటుతో నన్ను గెలిపించి హుస్నాబాద్ నియోజకవర్గం వర్గానికి ఎమ్మెల్యేగా బిజెపి జెండాను ఎగురవేసే అవకాశాన్ని ఇవ్వాలని గ్రామ ప్రజలందరినీ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి కోరారు, తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు అని రంగాలలో కమిషన్ల రంగంగా, బ్రోకర్ల మార్గంలో నే ప్రభుత్వ కాలేజీలు, పత్రులు, పాఠశాలలు, ప్రాజెక్టులు, ఇతర ఇతర వన్నీ కమిషన్ల పేరుతో కొనసాగే అని ఇకమీదట ఈ బిజెపి ప్రభుత్వం వస్తే వీటన్నిటికీ చెక్ పెట్టే అవకాశం కల్పించమని గ్రామ ప్రజలను కోరారు.

# గెలిపిస్తే జైత్ర యాత్ర... ఓడిస్తే శవయాత్ర

## డిసైడ్ చేసుకోండి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట నవంబర్ 28 (ప్రజామంటలు):** నన్ను గెలిపించి డిసెంబర్ 3న జైత్రయాత్రకు వస్తారో.. ఓడించి డిసెంబర్ 4న శవయాత్రకు వస్తారో... మీరే డిసైడ్ చేసుకోండి అంటూ ప్రజలను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి. మంగళవారం చివరి రోజున కమలాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రచార సభలో మాట్లాడుతూ.... ప్రజలను ఉద్దేశించి నాకు ఓటు వేసి గెలిపించి జైత్రయాత్ర చేస్తారో ఓడించి శివయాత్ర చేస్తారో మీరే డిసైడ్ చేసుకోండి అంటూ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. దయచేసి నాకు ఓటు వేయండి నన్ను గెలిపించండి లేనట్లయితే మా కుటుంబం మొత్తం ఉరి వేసుకొని చనిపోతామంటూ మాట్లాడటం రాజకీయాల్లో పెను మార్పులకు చోటు చేసుకుంది. వాస్తవానికి గెలుపు ఓటములు అనేటివి సహజం ప్రజల ప్రేమ ఆప్యాయలతోటి ఓటును అభ్యర్థించాలి కానీ నేను చస్తాను అంటూ అభ్యర్థించడం మాత్రం సరైన పద్ధతి కాదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.



ఎల్కతుర్తి మండల కేంద్రంలో కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారంలో పాల్గొన్నబోయినపల్లి వినోద్ కుమార్ తనయుడు డాక్టర్ ప్రతీక్. పాల్గొన్న ఎల్కతుర్తి సర్పంచ్ కొమ్మిడి నిరంజన్ రెడ్డి, ఎంపీటీసీ ల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, గ్రామ వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు, ప్రజలు, యువకులు తదితరులు

# హుజురాబాద్ త్రిముఖ పోరులో గెలుపు ఎవరిదో!?

## నేటితో ముగిసిన ఎన్నికల ప్రచారం

## హుజురాబాద్ గెలుపు ఆత్మ గౌరవం వైపా, ప్రభుత్వ సంక్షేమం వైపా, ఆరు గ్యారంటీల వైపా

**జమ్మికుంట నవంబర్ 28 (ప్రజామంటలు):** గత నెల రోజుల నుండి ఎన్నికల ప్రచారంలో ఆయా పార్టీల అభ్యర్థులు తమల్ని గెలిపిస్తే చేయాల్సినటువంటి పనుల గురించి చెప్పుకుంటూ పోయినటువంటి పరిస్థితి అయితే ప్రజలను నమ్మించడంలో ప్రజల మన్ననలు పొందడంలో ఎవరు సక్సెస్ అయితారనేది డిసెంబర్ 3న చూడాల్సినటువంటి పరిస్థితి ఉన్నది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల బలాబలాల గురించి విశ్లేషకుల అభిప్రాయాలను తెలుసుకొని గ్రౌండ్ రియాలిటీ చూసినట్లయితే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ బాబు ఉన్నత విద్యావంతుడు, సౌమ్యుడు ఉన్నత కుటుంబానికి చెందిన వ్యక్తిగా హుజురాబాద్ నియోజకవర్గం లో వొడితల ఫ్యామిలీ కి మంచి పేరు ప్రతిష్టలు ఉండటం జరిగింది. దీనికి తోడు తమ తాత వొడితల రాజేశ్వరరావు రాజ్యసభ సభ్యులుగా పని చేసినటువంటి నేపథ్యం నియోజకవర్గ ప్రజలకు అందు బాటులో ఉంటూ కష్ట సుఖాల్లో పాలుపంచుకుంటున్నటు వంటి కుటుంబముగా పేరు ఉండటం అనేది జరిగింది, దీనికి తోడు ప్రభుత్వ వ్యతిరేకత అలాగే రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి వీస్తున్న అనుకూల పవనాలు కలిసి వచ్చేటువంటి అంశాలు, ఆర్థిక సంపద కలిగినటువంటి కుటుంబం గా పేరు ఉన్నది ముఖ్యంగా రాజకీయాల్లో సేవాభావం దృక్పథంతో పనిచేస్తానని, నాకు ఉన్నటువంటి సంపద చాలు అని ప్రజలకు సేవే లక్ష్యంగా నేను రాజకీయాల్లోకి వచ్చానని ప్రమాణం కూడా చేయడం జరిగింది. అలాగే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజల మన్ననలు పొందడానికి ప్రయత్నించడం జరిగింది.



### బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి:

పది సంవత్సరాలుగా కేసీఆర్ పాలన చూసినటువంటి ప్రజలు కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను నమ్మే అటువంటి పరిస్థితులలో లేనట్లుగా నియోజకవర్గంలో ఆగుపడుతున్నది. దీనికి తోడు అభ్యర్థికి ఎమ్మెల్సీ పదవి ఉన్నప్పటికీ మళ్లీ ఎమ్మెల్యే గా పోటీ చేయడం అనేది కూడా ఒక ప్రతికూల అంశం గా చెప్పుకోవచ్చు. కెసిఆర్ ప్రభుత్వం బోలడన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ, ఇంకా నిరుద్యోగుల్లో నిరుత్సాహం, కుటుంబ పాలనతో తెలంగాణను ఆగం చేస్తున్నాడని అప వాదు, విమర్శ ప్రజల్లో బలంగా ఉంది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో టిఆర్ఎస్ మేనిఫెస్టోను మరొకసారి ప్రజలు నమ్ముతారా లేదా అనేది వేచి చూడాల్సిన అంశం.

### బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

ఈటల రాజేందర్ గత 20 సంవత్సరాలుగా నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ ప్రస్తుత పరిస్థితులలో ఈటెల రాజేందర్ ని గెలిపించిన బిజెపి ప్రభుత్వం ఏర్పడే పరిస్థితులు తెలంగాణలో ఆగుపడట్లేదు అనేది ప్రజల అభిప్రాయం. దీనికి తోడు ఈటెల రాజేందర్ ముఖ్యమంత్రి మీద ఛాలెంజ్ చేస్తూ గజ్వేల్లో పోటీ చేస్తున్నడు అంటే చాలెంజ్ కోసం హుజూరాబాద్ నియోజక వర్గం ప్రజలను వదిలేసి గజ్వేల్ లో పోటీ చేయడం అనేది ప్రజలకు నచ్చట్లేదు. 20 సంవత్సరాలు నుండి గెలిపిస్తున్నాం కాబట్టి ఈసారి కొత్తవారికి అవకాశం ఇయ్యాలే అనేది ప్రజల అభిప్రాయం. మార్పు రావాలి కొత్తవారికి అవకాశం ఇవ్వాలి అన్నటువంటి పరిస్థితులలో నియోజకవర్గ ప్రజలు డిసైడ్ అయినట్లుగా రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

### కొసమెరుపు...

ఏది ఏమైనా ఇప్పుడున్న పరిస్థితులను చూసినట్లయితే ప్రభుత్వ వ్యతిరేకత పవనాలు వీస్తున్నటువంటి పరిస్థితులలో ఆల్టర్నేట్ గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల వైపు చూస్తున్నట్లుగా ప్రజల అభిప్రాయం. హుజురాబాద్ నియోజకవర్గం ప్రజలు ప్రభుత్వ పథకాలను కానీ, ఆత్మగౌరవ నినాదాలు గాని నమ్మేటువంటి పరిస్థితులలో లేనట్లుగా గ్రౌండ్ రియాలిటీ అగుపడుతున్నది. రానున్న ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీ వైపా? లేక ఆత్మగౌరవం వైపా, లేక ఆరు గ్యారెంటీల వైపా అనేది డిసెంబర్ 3న తేలనున్నది.

# బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపుకై

## బిజెపి పట్టణ మహిళా అధ్యక్షురాలు ప్రచారం



**కోరుట్ల నవంబర్ 29 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గం బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ గెలుపు కోసం బిజెపి మహిళా పట్టణ అధ్యక్షురాలు ఐలాపురం పద్మారాణి ప్రచారం. ప్రతి షాపు తిరుగుతూ మోడీ ప్రవేశపడుతున్న పథకాల గురించి ప్రచారం చేశారు.మన కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద్ గెలుపు కోసం కోరుట్ల పట్టణ మహిళ మోర్చ సభ్యులు పట్టణంలో వివిధ సామాజిక వర్గానికి చెందిన ప్రజలను కలిసి అరవింద్ గెలుపు కోసం కృషి చెయ్యాలని కోరడం జరిగింది. భారతీయ జనతా పార్టీ మ్యానిఫెస్టో గురించి తెలంగాణ ప్రజలకు అన్ని విధాల పథకాలు వర్తించాలని పునరుద్ధరణ వ్యవసాయ దారిత పరిశ్రమల స్థాపన. బీడీ కార్మికుల కోసం ప్రత్యేక అధునాతన ఆసుపత్రి. కోరుట్ల మెట్పల్లి పట్టణాల్లో అధునాతన అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటు. నియోజకవర్గం అంతట మౌలిక వసతులు అభివృద్ధి. ఇంకా ఎన్నో కోరుట్ల నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధి కొరకై ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆస్పత్రుల్లో అర్హత గల కుటుంబాలకు 10 లక్షల వరకు ఉచిత వైద్యం. రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉచితంగా సంవత్సరానికి ఒకసారి ఆరోగ్య పరీక్షలు. ఉజ్వల యోజన పథకం కింద గ్యాస్ కనెక్షన్ ఉన్న పేద కుటుంబాలకు సంవత్సరానికి 4 ఉచిత సిలిండర్ రీఫిల్ లు. గల్ఫ్ లో ఉన్న కార్మికుల కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు. ఆడబిడ్డ భరోసా కింద అమ్మాయి పుట్టిన సంవత్సరం బీజేపీ ప్రభుత్వమే ఫిక్సిడ్ డిపాజిట్ చేస్తుంది. అమ్మాయికి 21 సంవత్సరాలు చేరిన తర్వాత 2 లక్షల రూపాయలు విత్ డ్రా చేస్కోవచ్చు. ప్రస్తుతం కేంద్రం ఎకరాకు ప్రతీ పంట పై ఎరువులపై అందిస్తున్న రూ. 18,000 సబ్సిడీకి తోడు అదనంగా చిన్న, సన్నకారు రైతులకు రూ.2500 అందించనుంది. రాజ్యాంగ విరుద్ధంగా ప్రస్తుతం అమల్లో ఉన్న మత ప్రాతిపదికన అందిస్తున్న రిజర్వేషన్లను ఎత్తివేసి ఆ వాటా రిజర్వేషన్లను వెనుకబడిన తరగతులకు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు అందించనుంది. మోడీ యొక్క పథకాలను అన్ని విధాల ఇంప్లిమెంట్ అయ్యేలా మన కోరుట్ల నియోజకవర్గం అభ్యర్థి ధర్మపురి అరవింద్ ని గెలిపిస్తే నియోజకవర్గంలోని ప్రతి పౌరునికి ప్రతి సభ్యురాలికి అన్ని పథకాలు అందేలా చూస్తారని కోరారు. మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్ణిమ చౌదరి, మహిళ మోర్చా అధ్యక్షురాలు ఐలపూరం పద్మారాణి, ప్రధాన కార్యదర్శి, ప్రియాంక, గాయత్రి, ఉపాధ్యక్షురాలు, మాధురి, స్వప్న కార్యదర్శులు, లావణ్య, సుజాత, లత నాయకురాలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి కోసం కాంగ్రెస్ ను గెలిపించండి



## కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబు

**హుజురాబాద్ నవంబర్ 28 (ప్రజామంటలు):** హుజురాబాద్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి ప్రణవ్ బాబు అన్నారు. మంగళవారం హుజరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ బాబు తన మద్దతుదారులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దుకాణాలలో ఇంటింటికి వెళ్లి తనను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో టిఆర్ఎస్ పాలన లో ప్రజల అవసరాలు తీరలేదని కేవలం ఎమ్మెల్యేలు, మంత్రులు వారి వారి ప్రయోజనాలే కాపాడుకున్నారని తెలియజేశారు. టిఆర్ఎస్ పాలన తో ప్రజలు విసిగిపోయారని అందుకే వారంతా కాంగ్రెస్ వైపు ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రజల ఆశలను తీర్చడం కోసం కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలను తీసుకొని వచ్చిందని అన్నారు. 6 గ్యారంటీలతో రాష్ట్రంలోని ప్రజల కష్టాలు తీరుతాయని ఆయన అన్నారు. బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్, బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డి లను ప్రజలు ఓడించాలని కోరారు. అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు పుష్పలత, కాజీపేట శ్రీనివాస్, ఖాలీద్ హుస్సేన్, సందమల్ల బాబు, ఎర్ర కుమార్, కొలిపాక శంకర్, కల్లూరి కిరణ్, అప్సర్, ఉప్పు శ్రీనివాస్, దశరథం, శ్రీనివాస్, జమదగ్ని, బండ నవీన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీకి టీజిపిఏ సంపూర్ణ మద్దతు

## రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)



**జమ్మికుంట నవంబర్ 29 (ప్రజామంటలు):** తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టిజిపిఏ) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మోత్కూరు యాదయ్య ఆదేశాల మేరకు కరీంనగర్ పట్టణంలోని ఉమ్మడి జిల్లాల టిజిపిఏ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఈ శాసనసభ 119 నియోజకవర్గ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి సంపూర్ణ మద్దతు తెలిజేశారు. తెలంగాణ రాష్ట్రములో నేటి వరకు సుమారు 6 లక్షల మంది విద్యార్థులు గురుకులాల్లో విద్యను అభ్యసిస్తున్నారు. 12 లక్షల మంది తల్లిదండ్రులు ఉన్నారనీ,ఇందులో ఎస్సి, ఎస్టి,బిసి, మైనార్టీ, జనరల్ గురుకులాలు ఉన్నాయన్నారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడక ముందు 268 మాత్రమే ఉండేవి. ప్రస్తుతం 1056 వరకు పెంచిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ దేనని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి నియోజకవర్గానికి అగ్రవర్ణ నిరుపేదలకు గురుకులం ఏర్పాటు చేస్తానని పార్టీ ఎన్నికల మేనిపేస్ట్ లో పొందుపరిచిందనీ టిజిపిఏ సంఘం స్వాగతం తెలిపారు. ఏ ఒక్క పార్టీ కూడా గురుకులాల కోసం అందులో చదువుకునే విద్యార్థుల గురించి ప్రస్తావించక పోవడం బాధాకరమని అన్నారు. నూతన గురుకులాల గురించి బిఆర్ఎస్ ప్రకటించిందనీ, ఆ పార్టీకే టిజిపిఏ మద్దతు బిఆర్ఎస్ కే ఉంటుందన్నారు. ప్రస్తుతం ఒక్కోక్క విద్యార్థికి రూపాయలు ఒక లక్ష 25 వేలు ఏడాదికి ఖర్చు చేస్తున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని ఎంతో మంది నిరుపేద విద్యార్థులను డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తీర్చిదిద్దుతున్న బీ ఆర్ఎస్ కే టిజిపిఏ మద్దతు తెలిపామన్నారు. బిఆర్ఎస్ పార్టీ మరోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, జనరల్ గురుకులాలకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ,ప్రత్యేక గురుకుల విశ్వవిదాలయం ఏర్పాటుకు కృషి చేయాలనీ,అద్దె భవనాల నుంచి సొంత భవనాల నిర్మాణాలు చేపట్టాలనీ, నాణ్యమైన విద్యా, వైద్యం అందించేందుకు పక్క ప్రణాళిక రూపొందించాలనీ, ప్రభుత్వం నియమించే కమిటిల్లో తల్లిదండ్రులకు బాగసామ్యం కల్పించాలనీ, గురుకుల విద్యాలయాలకు కార్పోరేషన్ ఏర్పాటు చేసి నామినేటెడ్ పోస్టులు ఏర్పాటు చేసి భర్తీ చేసి టిజిపిఏ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తున్నామని పేర్కొంటున్నాము.అంచలంచె లుగా హామీలు నెరవేరుస్తామని హామీ ఇవ్వడం వల్లనే మద్దతు బీఆర్ఎస్ పార్టీకి ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు) తెలిపారు. ఎన్నికల్లో తెలంగాణ ఎస్సీ,ఎస్టీ బీసీ, మైనార్టీ, జనరల్ గురుకులాలలో చదువుకునే విద్యార్థుల జీవితాలు వెలుగులు నింపేందుకు నిర్ణయం తీసుకున్నామని, దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మెరుగైన విద్యతో పాటు, నాణ్యమైన భోజనం, మౌలిక వసతుల, ఆరోగ్యంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని వారికి సుమారు 12 లక్షల మంది తల్లిదండ్రులు ప్రతి నియోజకవర్గంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, ముచ్చటగా మూడో సారి కెసిఆర్ ను ముఖ్యమంత్రిని చేసి మన హక్కులను సాధించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# గురుకుల ఉపాధ్యాయురాలికి సన్మానం

## అభినందించిన తెలంగాణ మైనారిటీ సొసైటి సెక్రటరీ షఫీ ఉల్లా



**హుజూరాబాద్ నవంబర్ 28 (ప్రజామంటలు):** తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ నర్సంపేటకు చెందిన గణిత ఉపాధ్యాయురాలు పోరండ్ల స్వాతిని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ సెక్రటరీ షఫీ ఉల్లా అభినందించినారు. పోరండ్ల స్వాతి తెలంగాణ మైనారిటీ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ 204 స్కూళ్ల నుండి గణిత ఒలంపియాడ్ ప్రిపరేషన్ లో నెంబర్ గా ఉంటూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలిగి తీయడం కోసం ఒలంపియాడ్ ప్రిపరేషన్కు ప్రత్యేక బుక్కును రచించి విద్యార్థుల భవిష్యత్తుకు అహర్నిశలు కృషి చేస్తున్నందుకు గాను సెక్రెటరీ అభినందించారు. ఈ సందర్భంగా రీజనల్ లెవెల్ కోఆర్డినేటర్ శ్రీపాల్, పాఠశాల ప్రిన్సిపాల్ చైతన్య, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

prajamantalau daily pages (29-11)f_times of varha main (13-2).qxd 11/29/2023 12:52 AM Page 7



## శ్రీలంక క్రికెట్ బోర్డులో తగ్గని విభేదాలు..

### క్రీడా మంత్రిని తొలగించిన దేశాధ్యక్షుడు



శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే సోమవారం క్రీడా మంత్రి రోషన్ రణసింగ్‌ను తొలగించారు. ప్రపంచ కప్ 2023లో పేలవమైన ప్రదర్శన తర్వాత, రణసింగ్ నవంబర్ 6న మొత్తం శ్రీలంక క్రికెట్ బోర్డుని సస్పెండ్ చేసి, ప్రపంచ విజేత కెప్టెన్ అర్జున రణతుంగ నేతృత్వంలో తాత్కాలిక కమిటీని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఆ తరువాత, అప్పీల్ కోర్ట్ ఒక రోజు తర్వాత ని పునరుద్ధరించింది. రోషన్ రణసింఘే మినహాయించడం అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ సస్పెన్షన్‌ను ఎత్తివేయడాన్ని సులభతరం చేస్తుంది. అయితే, ఇది ఖచ్చితంగా తెలియదు. రోషన్ స్థానంలో టూరిజం, ల్యాండ్ మినిస్టర్ హరీన్ ఫెర్నాండోకు కూడా క్రీడలు, యువజన వ్యవహారాల బాధ్యతలు అప్పగించారు. అంతకుముందు సోమవారం రోషన్ పార్లమెంటులో రాష్ట్రపతిపై ఆరోపణలు చేశారు. దేశ క్రికెట్ అడ్మినిస్ట్రేషన్‌లో అవినీతిని బయటపెట్టడం వల్ల తన ప్రాణాలకు ముప్పు ఉందని పేర్కొన్నాడు. ప్రపంచకప్‌లో నిరాశపరిచిన ప్రదర్శన తర్వాత, రోషన్ నవంబర్ 6న శ్రీలంక క్రికెట్ బోర్డు (%ూజ%)ని తొలగించారు. శ్రీలంక క్రికెట్‌కు తాత్కాలిక బోర్డు కూడా ఏర్పడింది. క్రీడా మంత్రి రోషన్ రణసింగ్ కార్యాలయం ఒక ప్రకటనలో, 'దేశానికి 1996 ప్రపంచ కప్ విజేత కెప్టెన్ అర్జున రణతుంగ కొత్త తాత్కాలిక బోర్డు ఛైర్మన్‌గా నియమితులయ్యారు' అంటూ తెలిపారు. ఆ తరువాత, అప్పీల్ కోర్ట్ ఒక రోజు తర్వాత %ూజ%ని పునరుద్ధరించింది. బోర్డుపై కూడా అవినీతి ఆరోపణలు వచ్చాయి. అంతకుముందు, భారత్‌తో ఓటమి తర్వాత, క్రీడల మంత్రి రోషన్ రణసింగ్ నవంబర్ 3న ఒక ప్రకటనలో శ్రీలంక క్రికెట్ బోర్డును దేశద్రోహి, అవినీతి అంటూ పిలిచారు. బోర్డు సభ్యులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో శ్రీలంక క్రికెట్ సెక్రటరీ మోహన్ డిసిల్వా నవంబర్ 4న తన పదవికి రాజీనామా చేశారు.

## విరాట్ కోహ్లీ వికెట్‌ను ఎప్పటికీ మర్చిపోను!



వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్లో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వికెట్ పడిన క్షణాలను తాను ఎప్పటికీ మర్చిపోను అని ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ మరోసారి చెప్పాడు. జీవిత చరమాంకంలో ఉన్నప్పుడు కూడా తనకు కోహ్లీ వికెట్ గుర్తొస్తుందన్నాడు. భారత అభిమానులతో నిండిన నరేంద్ర మోడీ మైదానం లైబ్రరీ అంత నిశ్శబ్దంగా పారిపోవడం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని కమిన్స్ పేర్కొన్నాడు. నవంబర్ 19న జరిగిన ఫైనల్లో ఆసీస్ చేతిలో భారత్ ఓడిపోయిన విషయం తెలిసిందే. భారత్ నిర్దేశించిన 241 పరుగుల లక్ష్యాన్ని ఆసీస్ మరో 7 ఓవర్లు ఉండగానే ఛేదించింది. వన్డే ప్రపంచకప్ 2023 ట్రోఫీని ఆస్ట్రేలియా నగరాల్లో తిప్పుతున్నారు. ఈ క్రమంలో మెల్‌బోర్న్‌లో 'ది ఏజ్'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో ప్యాట్ కమిన్స్ పలు విషయాలపై స్పందించాడు. '70 ఏళ్లు దాటిన తర్వాత మీరు మరణించే ముందు 2023 ఫైనల్ మ్యాచ్‌లో ఏ క్షణాల గురించి ఆలోచిస్తారు?' అని యాంకర్ పీటర్ ఫిట్జ్ సైమన్స్ అడగ్గా.. 'విరాట్ కోహ్లీ వికెట్ గురించి ఆలోచిస్తా' అని కమిన్స్ టక్కున సమాధానం ఇచ్చాడు. తనకు జీవితంలో అత్యంత అద్భుతమైన, సంతోషమైన క్షణం కోహ్లీ వికెట్ పడినప్పుడే అని చెప్పాడు. 'విరాట్ కోహ్లీ వికెట్ పడిన సమయంలో నాకు చాలా ఆనందంగా అనిపించింది. విరాట్ వికెట్ తీసిన తర్వాత మా ఆటగాళ్లు అందరం ఒక చోటుకి చేరుకున్నాం. అప్పుడు స్టీవ్ స్మిత్ 'ఒక్కసారి మైదానాన్ని చూడండి' మాతో అన్నాడు. ఆ క్షణం స్టేడియంలో దాదాపు లక్ష మంది భారత అభిమానులు ఉన్నారు. అందరూ సైలెంట్ అయిపోయారు. ఆ సమయంలో నరేంద్ర మోడీ మైదానం లైబ్రరీ అంత నిశ్శబ్దంగా మారిపోయింది. ఆ క్షణాలను నేను చాలా కాలం పాటు ఆస్వాదిస్తాను' అని ప్యాట్ కమిన్స్ వివరణ ఇచ్చాడు. కోహ్లీ వికెట్ పడిన క్షణాలను తాను ఎంతో ఎంజాయ్ చేశానని మ్యాచ్ అనంతరం కమిన్స్ చెప్పిన విషయం తెలిసిందే.

## పార్లమెంట్ ఎన్నికల్లో పోటీకి దిగుతున్న షకీబ్



బంగ్లాదేశ్ క్రికెటర్ షకీబ్ అల్ హసన్ కొత్త కెరీర్ ప్రారంభించబోతున్నాడు. షకీబ్ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నాడు. జనవరిలో జరిగే బంగ్లాదేశ్ పార్లమెంట్ ఎన్నికల్లో షకీబ్ పోటీ చేయనున్నాడు. ప్రస్తుతం అధికారంలో ఉన్న అవామీ లీగ్ తరఫున తన స్వస్థలమైన మగురా-1 నియోజకవర్గం నుంచి షకీబ్ పోటీ చేస్తున్నాడు. అవామీ లీగ్ నుంచి షకీబ్‌కు టికెట్ కూడా ఖరారైంది. జనవరి 7న బంగ్లాదేశ్‌లో ఎన్నికలు జరగనున్నాయి. అవామీ లీగ్ జాయింట్ సెక్రటరీ జనరల్ బహౌద్దీన్ నాసిమ్ బంగ్లాదేశ్‌లోని యువ తరంలో షకీబ్ అల్ హసన్‌కు ఉన్న భారీ ప్రజాదరణపై స్పందించారు. 'షకీబ్ ఒక సెలబ్రిటీ. దేశ యువతలో మంచి పాపులారిటీని కలిగి ఉన్నాడు. క్రికెట్ మాదిరి రాజకీయాల్లో కూడా రాణిస్తాడని నమ్మకం ఉంది' అని నాసిమ్ పేర్కొన్నారు. ప్రపంచకప్ 2023లో షకీబ్ అల్ హసన్ వేలికి గాయం కాగా.. ప్రస్తుతం అతడు చికిత్స తీసుకుంటున్నాడు. షకీబ్ మళ్లీ ఎప్పుడు మైదానంలోకి దిగుతాడనేదానిపై స్పష్టత లేదు. ఎన్నికల్లో బిజీగా ఉండే నేపథ్యంలో త్వరలో న్యూజిలాండ్‌తో జరిగే సిరీస్‌లకు షకీబ్ అందుబాటులో ఉండే అవకాశం లేదు. మూడు ఫార్మాట్‌లో కలిపి బంగ్లా తరఫున 430 మ్యాచ్‌లు ఆడిన షకీబ్.. 14406 పరుగులు, 690 వికెట్లు పడగొట్టాడు. ప్రపంచ అత్యుత్తమ ఆల్‌రౌండర్లలో ఒకడిగా షకీబ్ గుర్తింపు తెచ్చుకున్నాడు.

# ఉద్యమాల ద్రోహికి తగిన గుణపాఠం చెప్పండి

**బిసిలకు, ఎస్సీలకు, మహిళలకు, జర్నలిస్టులకు అన్యాయం చేసిన డా. సంజయ్ కుమార్**

**పాత్రికేయుల సంక్షేమం మరిచి సొంత పార్టీకి "గడి నిర్మించుకున్న" దొర**

**ఉచిత కంటి ఆపరేషన్లకు ఆధార్ కార్డు లెందుకు..?**



**జగిత్యాల నవంబర్ 29 (ప్రజామంటలు):** తెలంగాణ ఉద్యమాల సమయంలో ఎక్కడా కానరాని ఉద్యమాల ద్రోహి డాక్టర్ సంజయ్ కుమార్ కు ఈ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని ఉద్యమ కారుడు, తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళ వారం ఆయన ఒక ప్రకటన జారీ చేశారు. ఎంతో మంది ప్రాణాలు అర్పించి, సకల జనులు రోడ్డెక్కిన తెలంగాణ ఉద్యమాలలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఏనాడూ కనిపించిన దాఖలాలు లేవన్నారు. అంతే కాకుండా భారత రాజ్యాంగ పరంగా కల్పించబడిన మహిళల, ఎస్సీల, బిసి ల, జర్నలిస్టుల హక్కుల ను కూడా కాలరాసి వారికి కూడా తీరని అన్యాయం చేసిన నమ్మక ద్రోహి ఈ డా.సంజయ్ కుమార్ అని ప్రకటనలో చుక్క గంగారెడ్డి మండి పడ్డారు. జగిత్యాల మున్సిపల్ చైర్ పర్సన్ గా ఉన్న బిసి మహిళ డా. బోగ శ్రావణి రాజీనామా చేస్తే ఆ సీటును నేటి వరకు నియమించకుండా బిసి మహిళ లకు అన్యాయం చేశారని పేర్కొన్నారు. బండారి రజినీ అనే కౌన్సిలర్ కు మున్సిపల్ చైర్ పర్సన్ పదవి దక్కుతుందని ఆశతో అహర్నిశలు కృషి చేసిన బండారి నరేందర్ చివరకు పార్టీ కార్యక్రమాల లోనే ప్రాణాలు పోగొట్టుకున్నా ఆ కుటుంబాన్ని, ఆ కౌన్సిలర్ ను గుర్తించక పోవడం, చైర్ పర్సన్ పదవి ఇవ్వక పోవడం బాధాకరం అని సూచించారు. బిసి మహిళ కు చెందిన మున్సిపల్ చైర్ పర్సన్ పదవి ని ఒక "ఓసి పురుషునికి" కట్టబెట్టడం ఎంత వరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు. జగిత్యాల రూరల్ ఎంపిపి గాజుల గంగారాం గౌడ్ చనిపోయి రెండున్నర ఏండ్లు గడుస్తున్నా ఆ స్థానంలో ఎన్నికలు నిర్వహించక పోవడం, ఆ ఎంపిపి స్థానాన్ని కూడా మరో "ఓసి పురుషునికి" కట్టబెట్టడం ప్రజలు ఆలోచించాలని ఆయన కోరారు. అలాగే జగిత్యాల అర్బన్ ఎంపిపి ఎస్సీ మహిళ దురదృష్ట వశాత్తు మరణించి రెండేండ్లు అయినా ఆ స్థానాన్ని నేటికీ భర్తీ చేయకపోవడం ఈ దొర అహంకారానికి నిదర్శనం కాదా అన్నారు. ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ తన వైద్యం పేరుతో చేస్తున్న ఉచిత కంటి ఆపరేషన్ల కు ఆధార్ కార్డు జిరాక్స్ లు ఎందుకు తీసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. అందులో గల మతలబ్ ఏమిటో ప్రజలకు తెలియ జెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. నూకపెల్లి లోని డబల్ బెడ్ రూం ఇండ్లు అనర్హులకు ఇవ్వడం, నిరుపేదల నుండి ఆ ఇండ్ల కేటాయింపు విషయంలో రెండు - మూడు లక్షలు వసూళ్లు చేయడం, అర్హులైన లబ్ధదారులు ఎంత మొర పెట్టుకున్నా ఈ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నోరు మెదపక పోవడంలో అంతర్యం ఏమిటని చుక్క గంగారెడ్డి సూటిగా ప్రష్ణించారు. ఆ అవినీతి కేసులో ఇద్దరిపై కేసులు అయ్యి జైల్ కు పోయి వచ్చారని, అందులో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు పాత్ర లేదా అని ఆయన అనుమానాలను కూడా వ్యక్తం చేశారు. చివరకు జర్నలిస్ట్ లకు సైతం ఇండ్ల స్థలాలు ఇస్తున్నామని మాటలు చెప్పి, నమ్మించి మోసం చేసి అత్యంత విలువైన ప్రభుత్వ స్థలంలో తన బిఆర్ఎస్ పార్టీ కి "దొర గడి" లాంటి కార్యాలయ భవనం అయితే కట్టుకున్నాడని ఆరోపించారు. జగిత్యాల నియోజక వర్గ పరిధిలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఇలా ఎన్నెన్నో మోసాలు చేశారని, ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా సరిగా అమలు కాలేదని, ఎందులో చూసినా అవినీతి అక్రమాలే కనిపిస్తున్నాయని చుక్క గంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బిసి లకు, ఎస్సీ లకు, మహిళలకు, నిరుపేదలకు, లబ్ధిదారులకు, చివరకు జర్నలిస్ట్ లను కూడా వదలకుండా మోసం చేసి, అన్యాయాలకు, అక్రమాలకు పాల్పడి పూర్వం లాగే దొరల పాలన కొనసాగించి "దొర గడీ"ని నిర్మించుకున్న ఈ జగిత్యాల దొరగారైన డా. సంజయ్ కుమార్ కు నియోజకవర్గ ప్రజలు ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పి ఆ దొర అహంకారాన్ని అణచి వేయాలని చుక్క గంగారెడ్డి పిలుపునిచ్చారు.

# ముంబై ఇండియన్స్‌ను వీడనున్న బుమ్రా?

ఐపీఎల్ 2024 మినీ వేలంకు ముందు నాటకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికే హార్దిక్ పాండ్యా గుజరాత్ టైటాన్స్ కెప్టెన్సీ కూడా వదులుకుని ముంబై ఇండియన్స్‌లో చేరాడు. ఇది క్రికెట్ వర్గాల్లో పెద్ద చర్చనీయాంశం అయింది. తాజాగా ముంబై ఇండియన్స్ స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా ఆ జట్టును వీడుతున్నాడని సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఇందుకు కారణం హార్దిక్ ముంబైలోకి రావడమే అట. అందులో ఎంత నిజముందో తెలియదు కానీ.. ప్రస్తుతం నెట్టింట బుమ్రా పేరు మాత్రం ట్రెండింగ్ అవుతోంది. జస్ప్రీత్ బుమ్రా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ఇప్పుడు సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. 'నిశ్శబ్దమే కొన్నిసార్లు అత్యుతమ సమాధానం' అని ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు. ఈ పోస్ట్ ముంబై ఇండియన్స్‌ను బుమ్రా వీడనున్నాడనే వాదనకు బలం చేకూరుస్తోంది. అంతేకాకుండా ఇన్‌స్టాగ్రామ్, ట్విటర్ వేదికగా ముంబై ఇండియన్స్ పేజీలను అన్‌ఫాలో చేయడం.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) పేజీని ఫాలో అవుతుండటం కూడా ముంబైకి బుమ్రా గుడ్ బై చెపుతున్నాడనడానికి బలం చేకూరుస్తోంది. ట్రేడింగ్ ద్వారా ఆర్‌సీబీలోకి బుమ్రా వెళ్తున్నట్లు నెట్టింట ప్రచారం జరుగుతోంది. బుమ్రా కోసమే జోష్ హాజెల్‌వుడ్‌ను ఆర్‌సీబీ వదిలేసిందనే వార్తలు వస్తున్నాయి. రోహిత్ శర్మ తర్వాత ముంబై ఇండియన్స్ భవిష్యత్తు సారథ్యంపై జస్ప్రీత్ బుమ్రా ఆశలు పెట్టుకున్నాడట. ట్రేడింగ్ ద్వారా హార్దిక్ పాండ్యా ముంబైలోకి రావడంతో బుమ్రా అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. హార్దిక్ రాకతో కెప్టెన్సీ అవకాశాలు లేవని భావించిన బుమ్రా.. ఆర్‌సీబీలోకి వెళ్లేందుకు సిద్ధమయ్యాడట. రోహిత్ శర్మ టీ20లకు స్వస్తి పలకాలనే యోచనలో ఉన్నాడన్న వార్తల నేపథ్యంలో.. హార్దిక్ ముంబై కెప్టెన్సీ చేపట్టడం లాంఛనమే కానుంది. ఇదే బుమ్రా అసహనానికి కారణం అట. మరి ఇందులో ఎంత నిజముందో తెలియాలంటే.. డిసెంబర్ 12



(ట్రేడింగ్ విండోకు ఆఖరి గడువు) వరకు ఆగాల్సిందే.

## బన్నీతో కలసి నటించాలని ఉంది

### మనసులో మాట బయటపెట్టిన కృతిసనన్



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కృతి సనన్ ఈ ఏడాది 'ఆదిపురుష్' మూవీ తో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. బాలీవుడ్ దర్శకుడు ఓం రౌత్ దర్శకత్వంలో రామాయణం ఆధారంగా తెరకెక్కిన సినిమా ఫ్లాప్ అయినా ఇందులో సీత పాత్రలో కృతి సనన్ నటన ఆడియన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంది. ఇక ఇటీవల ఈ ఏడాది ఉత్తమ నటిగా నేషనల్ అవార్డు అందుకొని అందరి దృష్టిని ఆకర్షించింది. ఇదే వేడుకలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో కలిసి కృతి సనన్ దిగిన ఫోటో అప్పట్లో నెట్టింట తెగ వైరల్ గా మారింది. అదే సమయంలో తనకు బన్నీతో కలిసి నటించాలని ఉందని కూడా చెప్పింది. తాజాగా ఇదే విషయంపై మరోసారి స్పందిస్తూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది కృతి సనన్. 'అల్లు అర్జున్‌ను మొదటిసారి జాతీయ అవార్డుల వేడుకలో ప్రత్యక్షంగా చూశాను. అప్పుడు మేమిద్దరం ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం. ఆయన అద్భుతమైన నటుడు. తన నటనకి నేను అభిమానిని. చాలా తెలివైన వ్యక్తి. బన్నీతో కలిసి పనిచేసే క్షణం కోసం ఎంతో ఆసక్తి ఎదురు చూస్తున్నా. ఎవరైనా దర్శకుడు మా ఇద్దరితో సినిమా తీయాలని ఆశిస్తున్నా. ఇది త్వరగా జరగాలని కోరుకుంటున్నా' అంటూ మరోసారి తన మనసులో కోరికను బయట పెట్టింది కృతి సనన్. బన్నీతో కలిసి నటించాలని ఉందని ఈ హీరోయిన్ చెప్పడం ఇది మొదటిసారి కాదు. తనకు నేషనల్ అవార్డు వచ్చిన సందర్భంగా అభినందిస్తూ బన్నీ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టగా దానికి ఆమె స్పందిస్తూ.. 'మీతో కలిసి నటించాలని ఉంది' అంటూ రిప్లై ఇచ్చింది. అలా సందర్భం వచ్చిన ప్రతిసారి బన్నీతో కలిసి నటించాలని ఉందని చెప్పడం ఫ్యాన్స్ ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. దీంతో కృతి సనన్ కామెంట్స్‌కి ఏకీభవిస్తూ ఫ్యాన్స్ సైతం మీకు కచ్చితంగా బన్నీతో నటించే ఛాన్స్ వస్తుందంటూ సోషల్ మీడియా వేదికగా తమ ఆశాభావాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఇదిలా ఉంటే కృతి సనన్ ఈమధ్య నిర్మాతగా మారిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే తాను నిర్మాతగా తీస్తున్న ప్రాజెక్టు గురించి మాట్లాడుతూ.. 'మహిళా ప్రాధాన్యం ఉన్న సినిమాలను తీయాలనుకుంటున్నాను. ప్రస్తుతం నిర్మిస్తున్న 'దో పత్తి' అనే సినిమా సవాళ్లతో కూడుకుంది. ఇంత గొప్ప ప్రాజెక్ట్ కి నిర్మాతగా వ్యవహరించడం ఎంతో గౌరవంగా భావిస్తున్నా' అని చెప్పుకొచ్చింది కృతి సనన్.

## రష్మిక ప్రధాన పాత్రలో ది గర్ల్ ఫ్రెండ్

నేషనల్ క్రష్ రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో నటించబోతోన్న చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్. ఇటీవలే ఈ సినిమాకు సంబంధించి ప్రకటన వచ్చింది. అనౌన్స్‌మెంటే ఈ సినిమాపై సినీ ప్రియుల్లో ఆసక్తిని కలిగించింది. మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, మాస్ మూవీ మేకర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మించనున్న ఈ చిత్రాన్ని 'చి.ల.సౌ, మన్మథుడు 2' చిత్రాలతో ప్రతిభ గల దర్శకుడిగా పేరు తెచ్చుతున్న రాహుల్ రవీంద్రన్ తెరకెక్కిస్తున్నారు. విద్య కొప్పినీడి, ధీరజ్ మొగిలినేని నిర్మాతలు. ఈ సినిమా తాజాగా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా హైదరాబాద్‌లో లాంఛనంగా ఈ సినిమాని మేకర్స్ ప్రారంభించారు. చిత్ర ముహూర్తపు సన్నివేశానికి నిర్మాత అల్లు అరవింద్ క్లాప్ నివ్వగా, డైరెక్టర్ మారుతి కెమెరా స్విచ్చాన్ చేశారు. 'బేబి' సినిమాతో సంచలనాన్ని క్రియేట్ చేసిన డైరెక్టర్ సాయి రాజేష్ ఫస్ట్ షాట్‌కు దర్శకత్వం వహించారు. వైవిధ్యమైన ప్రేమ కథతో తెరకెక్కనున్న ఈ సినిమా త్వరలోనే రెగ్యులర్ షూటింగ్‌కు వెళ్లనుంది. మేకర్స్ ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. ప్రజంట్ ట్రెండ్‌కి కావాల్సిన అన్ని అంశాలతో ఈ సినిమా తెరకెక్కుతోందని, సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని తెలిపారు.

## కాంతారా ప్రీక్వెల్‌లో ప్రముఖ నటులు




'కాంతార' సినిమాతో టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగ్రా నిలిచాడు కన్నడ యాక్టర్ రిషబ్ శెట్టి. ఈ టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ తెరకెక్కించిన కాంతార బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించింది. కాగా ఇప్పుడు రిషబ్ శెట్టి దర్శకత్వంలో కాంతార ప్రీక్వెల్?గా వస్తుంది 'కాంతార చాప్టర్ -1. కాంతార చాప్టర్ 1 ఫస్ట్ లుక్‌తోపాటు టీజర్ కూడా విడుదల చేసింది. కాంతారను మించిన విజువల్స్ బాక్సాఫీస్ వద్ద మోత మోగించడం ఖాయమని టీజర్‌తో క్లారిటీ ఇచ్చేశాడు రిషబ్ శెట్టి.తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన ఆసక్తికర అప్‌డేట్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. ఈ చిత్రంలో వివిధ ఇండస్ట్రీల నుంచి 15 మంది పాపులర్ యాక్టర్లు కనిపించబోతున్నారన్న వార్త ఇప్పుడు మూవీ లవర్స్‌ను ఎక్జయిటింగ్‌కు లోను చేస్తోంది. పాన్ ఇండియా రేంజ్‌కు ఏ మాత్రం తగ్గకుండా ఉండేలా టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్, మాలీవుడ్ నుంచి 15 మంది యాక్టర్లను తీసుకోబోతున్నారట. ఒకవేళ ఇదే నిజమైతే కాంతార చాప్టర్ 1 ఘనవిజయం సాధించడం ఖాయమైపోయినట్టేనంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు. ప్రస్తుతానికి ఇది గాసిప్ మాత్రమే అయినా ఈ వార్తను మాత్రం ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు సినీ జనాలు. తొలిపార్టును రూ.16 కోట్లలోపే తెరకెక్కించిన రిషబ్ శెట్టి.. ప్రీక్వెల్ కోసం రూ.120 కోట్ల భారీ బడ్జెట్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు సమాచారం. రిషబ్ శెట్టి టీం ఒక్క ప్రీ ప్రొడక్షన్ కోసమే రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు జోరుగా టాక్ నడుస్తోంది. హొంబలే ఫిల్మ్స్ పతాకంపై విజయ్ కిరంగదూర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా.. అజనీష్ లోకనాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లిష్ భాషల్లో విడుదల చేయనున్నారు. మొత్తానికి విడుదలకు ముందే కొత్త కొత్త అప్‌డేట్స్‌తో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తోంది కాంతార చాప్టర్ 1.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com